బాధిత కుటుంబానికి అరూరి పరామర్శ



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ కొత్తపేటకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఇసంపెల్లి ఐలయ్య కుటుంబాన్ని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించారు. ఇటీవల గుర్తుతెలియని దుండగులు ఐలయ్య ఇంటిని దగ్ధం చేయగా విషయం తెలిసిన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బుధవారం ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ ఘటనకు కారకులైన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దుఃఖిస్తున్న... దూది పువ్వు...



నవతెలంగాణ-రాయపర్తి

కరెంటు కనికరించకున్నా మేఘం మన్నించుకున్న.. ఎవుసాయం చేయాలనే సంకల్పంతో రైతన్న చాలీచాలని నీళ్లతో భూమిని చదును చేసి ట్రాక్టర్ తో దుక్కి దున్ని.. ఎడ్ల అచ్చు నాగలితో అచ్చు గీతాలు దున్నుకొని.. విత్తనాలు నాటి పుడమిఒడిలో నుంచి మొలకెత్తే మొక్కను కనుపాపల్లో దాచుకొని కాపాడుకుంటూ.. చిన్నారి పాపను లాలించి పాలించినట్లుగా పంటను కలుపు కమ్మేయకుండా, కీటకాలు కాటేయకుండా కాపాడుకుంటూ.. గులాబీ తెగులు,తెల్లదోమ, తామర పురుగుల నుండి పంటను రక్షించుకోవడానికి ఎరువుల దుకాణంలో ఖాతా పెట్టి కొమ్మ కొమ్మకు పిచికారి చేసి.. ఉన్న సాగునీళ్లతో సరిదిద్దుకొని పంటను సాగు చేస్తే.. కా యపగిలి దూది పువ్వు విచ్చుకొని వికసించగా మిచంగ్ తుపాన్ రైతు ఆనందాన్ని, ఆదాయాన్ని మింగేసింది.. కురుస్తున్న వర్షానికి దూది కారి నేలరాలిపోతుంది.. పువ్వులోని గింజలు మొలకెత్తడంతో రైతుతోపాటు దూది పువ్వు దుక్కిస్తోంది...!

కుల వివక్షను రూపుమాపడమే అంబేడ్కర్‌కు అసలైన నివాళి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరూరి కుమార్



నవతెలంగాణ-మట్టెవాడ

దేశంలో నేటికీ కొనసాగుతున్న కుల వివక్ష అంటరానితనాన్ని రూపుమాపడం సమానత్వం, రాజ్యాంగ హక్కుల సాధన కొరకు నిరంతరం పోరాడటమే భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌కు అసలైన నివాళి అని కేవీపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకొని కేవీపీఎస్ ఆధ్వర్యంలో వరంగల్ రామన్నపేట ప్రధాన కూడలిలో సంఘం జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న విధానాలతో దేశాన్ని పాలిస్తున్న బీజేపీమతతత్వ విధానాలను ఎండగడుతూ, నితరం పోరాడటమే అంబేద్కర్‌కు అసలైన ఘన నివాళి అని కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సింగారపు సుమన్, సౌరం ఆనందం, అనిల్, ఇమ్మడి కిరణ్, జన్ను బాబు, ఆరేపల్లి బాబు, బాలు, ఇల్లందుల ఎలీషా, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శం శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి

- బల్దియాలోనే ఏకైక మహిళ శానిటరీ ఇన్‌స్పెక్టర్
- విధి నిర్వహణలో సన్మానాలు, సత్కారాలు ఎన్నో
- హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

నవతెలంగాణ-వరంగల్



పారిశుధ్య పనులు చేయించడం కత్తి మీద సాము లాంటిది. ఎంత ప్రత్యేక చొరవ తీసుకున్నప్పటికీ కొన్ని పారిశుధ్య సమస్యలు ఎదురవు తుంటాయి. అయినప్పటికీ ప్రతి సమస్యను పరిష్కారం దిశగా ఇటీవల బల్దియా పరిధిలో రెండవ, మూడవ డివిజన్లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా శానిటరీ ఇన్‌స్పెక్టర్ రావిరాకుల ప్రశాంతి ఒక ప్రత్యేకతను సంతరించుకొని ఎప్పటికప్పుడు చెత్తను తొలగించడంతోపాటు డ్రైనేజీలను శుభ్రం చేయించి మురుగు నీరు నిలవ ఉండకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు వీధుల్లో పర్యవేక్షణ చేస్తూ ఎక్కడైనా పారిశుధ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే పారిశుధ్య సిబ్బందిచే చెత్తను తొలగించి అక్కడి కాలనీ వాసులకు పరిసరాల పరిశుభ్రం పట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తునే, తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడంతో పాటు ప్రతి మహిళలకు అవగాహన కల్పించడం వల్ల నేరుగా వారు తడి, పొడి చెత్తను వేరువేరుగా సిబ్బందికి అందజేయడం గమనార్హం. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా స్వచ్ఛభారత్ ఆటోలను ప్రతిరోజు ఉదయం చెత్తను సేకరించి, నేరుగా డంపింగ్ యార్డ్‌కు పంపించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ఏకైక మహిళ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉండడం ఒకవైపు పాశుధ్య కార్మికులను సమన్వయం చేస్తూ బాధ్యతాయుతంగా పనులు నిర్వర్తించేందుకు కృషి చేస్తూనే ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండడం పలువురి చేత సన్మానాలు సత్కారాలు పొందడం వలన యువతకు ఆదర్శంగా నిలబడిందని పలువురు అభినందిస్తున్నారు.

ప్రతిరోజు చెత్తను సేకరిస్తున్నారు : సుష్మ, పైడిపల్లి



గతంలోకంటే ప్రస్తుతం ఎప్పటికప్పుడు చెత్తను ప్రతిరోజు సేకరిస్తున్నారు. ఎక్కడ డ్రైనేజ్‌లలోఉన్నా చెత్తను తొలగించి మురుగు నీరు నిల్వఉండ కుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడైనా చెత్త పేరుకుపోయిన డ్రైనేజీల్లో మురుగునీరు నిల్వఉంటే శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకువెళుతున్నాం. వెంటనే పారిశుధ్య సమస్యలు పరిష్కరిస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : రవిరాకుల ప్రశాంతి, శానిటరి ఇన్‌స్పెక్టర్



ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.చెత్త పేరుక పోతే వెంటనే తమ దృష్టికి తీసుక రావాలని చెప్పుతు న్నాం. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జీఎఫ్ సీ, స్వచ్ఛ హీసేవ, సఫాయిమిత్ర సురక్ష చాలెంజ్,ప్లాస్టిక్ నిషేధంపైన అవగాహన కార్యక్రమాలు చేస్తున్నాం.

ఉద్యమకారులకు శుభాకాంక్షలు : కూరపాటి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అన్ని వర్గాల ప్రజలు నిరంకుశ పాలన అంతమొందించినందుకు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ బుధవారం అందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. నూతన ప్రభుత్వం ఉద్యమకారుల ప్రజల నిరుద్యోగుల చిన్న సన్న కారు రైతుల, మహిళల పేదల ఆశయాలు నెరవేర్చాలని సామాజిక న్యాయ, ప్రజాస్వామ్య ప్రభుత్వ నడపాలని అన్ని సామాజిక వర్గాలకు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక న్యాయం జరగాలని, అన్ని జిల్లాల అభివృద్ధిని ప్రోత్సహించే నూతన ప్రభుత్వాన్ని కోరారు.

సీపీఐ (ఎంఎల్) ఎమ్మెల్యేను కలిసిన నేతలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



భారత కమ్యూనిస్టు పార్టీ కొత్తగూడెం శాసన సభ్యుడు కూనంనేని సాంబ శివరావును బుధవారం మగ్దుం భవన్‌లో బీకేఎంయూ జాతీయ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీకేఎంయూ జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు నేదునూరి రాజమౌళి, సీపీఐ మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను పుట్టనిద్దాం... ఎదగనిద్దాం

- వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీతానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

ఆడపిల్లలను పుట్టనిద్దాం ఎదగనిద్దాం రక్షిద్దాం అని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ నానాజీ వాకాడే అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో బేటి బచావో బేటి పడావో పై సంబంధిత శాఖ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆడ పిల్లల ఎదుగుదలకు సమాజంలో చైతన్యం తీసు కురావాలని సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షల చట్టంపై వైద్య సిబ్బంది ఆశ వర్కర్లతో ఆడపిల్లలని అవకాశం ఉందని అన్నారు. బేటి బచావో బేటి పడావో పై అవగాహన కార్యక్ర మాలు ప్రతి మూడునెలల కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని, దానికనుగుణంగా పాఠశాల ల్లోని బాలికలకు ఆత్మస్థైర్యాన్ని కలిగించేలా చైత న్య కార్యక్రమాలు స్ఫూర్తి పెంచడానికి గ్రామాల్లో తరచు ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలకు చట్టపరమైన సంరక్షణ కల్పించి కృషి చేయాలి అన్నారు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జరిమానా జైలు శిక్షణ పై ప్రజల కు వివరిస్తూ విరివిగా ప్రచారం చేయాలన్నారు. ముందస్తు త్రైమాసిక నివేదికలు తయారు చేసు కుని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సంబంధిత శాఖల సహకారం తో బాలిక సాధికా రత దిశగా జిల్లాను మొదటి స్థానం లో నిలపాలని అన్నారు.ఈ కార్యక్రమం పై గ్రామస్థాయి నుంచి సర్పంచులను అదేవిధంగా పట్టణ ప్రాంతాలలో వార్డ్ మెంబర్లను భాగస్వాములు చేసినచో మంచి ఫలితాలు వచ్చే నిర్వహించాలని జిల్లా విద్యా శాఖ అధికారిని కోరారు.వివిధ ప్రచార మాధ్య మాల ద్వారా భేటీ బచావో బేటి పడావో కార్యక్ర మం పై విస్తత ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద బేటి బచావో బేటి పడావో కార్యక్రమం గురించి ముందస్తు ప్రణాళిక తయారు చేసి సంబంధిత లైన్ డిపార్ట్మెంట్స్ చేయవలసిన విధి విధానాలను వివరించారు.జిల్లా మిషన్ కోఆర్డినే టర్ పావని పీపీటీ ప్రజెంటేషన్ ద్వారా లైన్ డిపార్ట్మెంట్స్ యొక్క విధి విధానాలను, బాధ్య తలను వివరించారు.వివిధ లైన్ డిపార్ట్మెంట్స్ మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ ,యూత్, క్రీడలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,నెహ్రూ యువ కేంద్రం కో-ఆర్డినేటర్ ఆధ్వర్యంలో బెటి బచావో-బెటి పడావో కార్యక్ర్యమాలను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్ళుటకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పంచా యితీ అధికారి కల్పన, సీడబ్ల్యూసీ ఛైర్పర్సన్ వసుధ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం
























నవతెలంగాణ-వరంగల్

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు జన్ను అనిల్ కుమార్ అన్నారు. దేశాయిపేట్ బాబు జగ్జీవన్‌రామ్ జంక్షన్‌లో బుధవారం కాంగ్రెస్ నాయకులు జన్ను అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 67వవర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు జన్ను పూర్ణ ప్రసన్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ 1891 ఏప్రిల్ 14న సెంట్రల్ ప్రావిన్స్ లోని (నేటి మధ్యప్రదేశ్) మోవ్‌లో సుబేదార్ రామ్‌జీ మాలోజీసక్పాల్, భీమాబాయి సక్పాల్ దంపతులకు జన్మించారని తెలిపారు. భారతదేశానికి ఎనలేని సేవలు చేశారని అన్నారు. దళిత బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అని కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న ఢిల్లీలో నిద్రలోనే మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జేసీ కోర్నెల్, దామెర రమేష్, పోలేపాక మధు, పోగుల రాము, జన్ను శ్రీను, జన్ను రాజు, వీర సునీల్, జన్ను ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

పర్వతగిరి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు అన్నారు. మండల కేంద్రం లో బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొట్ల మహేంద్ర,సొసైటీ డైరెక్టర్ జుల్లపల్లి గంగాధరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కూసం రాంచందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఏనుగల్‌లో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ, సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి, ఎంపిటిసి కోల మల్లయ్యలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారివెంట మండల ప్రధాన కార్యదర్శి మాంకాల శ్రీనివాస్, నాయకులు సంపత్, బిక్షపతి, మధుకర్‌రావు, నరసింగం, సతీష్‌రావు, బిక్షపతి, రమేష్ తదితరులుఉన్నారు. మండలంలోని చింతనెక్కొండలో మాజీ ఎంపిటిసి దబ్బెట యాలాద్రి ఆధ్వర్యంలో, వర్ధకొండలో మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లం దాసు కుమార్, తాటి కాయల నర్సయ్య దుబ్బుర సురేందర్, బాల్లే రాజు, చిన్న రంగయ్య, సాంబరాజు, స్వామి, రాం చందర్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్నారం షరీఫ్‌లో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోడేటి దయాకర్, మన్సూర్ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్లెడలో బోనగిరి దుర్గేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా కుమార్, ఉపాధ్యక్షుడు పసుల శ్రీనివాస్, దాసరి సారయ్య, తక్కలపల్లి కుమార్, వర్ధకొండ రమేష్,చిరుత రాజేష్, మేడగాని యాకయ్య,ఆదోండ అశోక్,ముదురకోళ్ల అశోక్, చిరుత సమ్మయ్య, చిరుత శ్రీను, చిరుత ప్రసాద్, పులిగుజ్జు పవన్, పూస యాకయ్య,దాసరి లచ్చయ్య, తక్కలపల్లి కుమార్ పసుల రవి దాసరి రవీందర్ దాసరి మధుకర్ రాపాక అరుణ్ వంగాల సురేష్ యాసారపు సురేష్ పాల్గొన్నారు.

ఎంజీఎంలో బీఆర్.అంబేద్కర్ వర్ధంతి ...

మట్టెవాడ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు పల్లె ఉదయ్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ఎంజీఎం ఉద్యోగులు పాల్గొనగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రి భారతీయ సమాజంలోని అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన్ను ఆనంద్ మాదిగ, ఎంజీఎం యూనిట్ ఔట్సోర్సింగ్ అధ్యక్షులు, మంద సుమలత మాదిగ, నెల్సన్ మాదిగ, కె.సమ్మయ్య, మంద సురేష్‌మాదిగ, నామిండ్ల సంపత్‌మాదిగ, కె.రాధామాదిగ, ఎండి.పాషా తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ ఆర్టీఏ జంక్షన్‌లో ....

వరంగల్ ఆర్టిఏ సమీపంలోని అంబేద్కర్ జంక్షన్‌లో బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వర్ధంతి అంబేద్కర్ ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్ర విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి గద్దల కుమారస్వామి అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దపాక ఎల్లయ్య, మన్నే బాబురావు, యాడాల రవీందర్, టిఎస్ఎస్‌పి ఫోర్త్ బెటాలియన్ రిటైర్డ్ పోలీస్ అధికారుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇనుగాల జోగిరెడ్డి, మైదం సంజీవ, ఎండి.సలీం, ఎర్ర సాంబయ్య, యాడాల జగపతి, కలకోట్ల క్రాంతి, నీలం సంజీవ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

గీసుకొండ : మండలంలోని చంద్ర పల్లి గ్రామంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రుద్ర ప్రసాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలపక్షాన పోరాడి రాజ్యాంగం ద్వారా ప్రజల సర్వహక్కులు కల్పించిన మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆయనను కొనియాడారు, యువత అంబేద్కర్ ఆశయాలను పునికిపుచ్చుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, రవి, వినోద్, మహేందర్, ఐలయ్య మనోజ్, కుమార్, కిషోర్, బిక్షపతి, రాజు,స్వామి, సాంబయ్య ఓదెలు, దయాకర్, శ్రీను, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను హరిస్తున్న పాలకులు

మట్టెవాడ : భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను పాలక ప్రభు త్వాలు హరించి వేస్తున్నాయని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శివనగర్ తమ్మెర భవన్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేకల రవి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, బహుజనులు ముందుకుసాగాలన్నారు. లాల్‌జెండాలు ఎత్తుకొని అంత రాలు లేని నవ సమాజ నిర్మాణానికి ఉద్యమించాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా కార్యవర్గ సభ్యులు దండు లక్ష్మణ్ డీ ఎచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సంగీ ఏలేంధర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి మస్క సుధీర్, నాయకులు యాకాంబ్ర చారి, రాజేందర్, వేంకటాద్రి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం కాశిబుగ్గలో ఘనంగా నిర్వహించారు. 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ కాశిబుగ్గలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కుసుమ సతీష్, నాయకులు సింగాపురం చిరంజీవి, తోట బాలరాజు, గొర్రె ప్రశాంత్, ఫయాజ్, దేవునూరి రవీందర్, చిలువేరు శ్రీనివాస్, గొర్రె వంశీ, శివ ప్రసాద్, శేఖర్, గోవర్ధన్, మహేష్, స్వరాజ్, విజయ్, దేవరాజ్, నటరాజ్, ఆయుబ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను భాస్కర్ కాశిబుగ్గలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు సముద్రాల పరమేశ్వర్, జన్ను స్లైలాబ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌వాదుల నివాళి

రాయపర్తి : భారత రాజ్యాంగం నిర్మాత, జగమెరిగిన మేధావి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వాదులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐత మల్లేష్, బూరుగు నవీన్, గారే సందీప్, వేల్పుల వెంకట సాయిలు, అంబేద్కర్‌వాదులు ఐత లక్ష్మణ్, గూగులోత్ చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

నల్లబెల్లి : భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలలో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈసంపల్లి అఖిల్, వైనాల మధు, పూచి ఇంద్రు, కోయల వీరన్న, గాజుల బిక్షపతి, పరికి పవన్, ప్రభాకర్, బాబురావు, రాజు, సాంబయ్య, శ్రీధర్, సది తదితరులు పాల్గొన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో ...

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలలో భాగంగా మండలంలోని దళితసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ జన్ను జయ రాజు, బానోతు సంగులాలు, పరికి కోర్నేల్ హాజరై భారతదేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గురించి కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోడేటి సాగర్, బొమ్మ కంటి అనిల్, నాగెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నాయినికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-హన్మకొండ



రాష్ట్ర మంత్రి వర్గంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి అవకాశం కల్పించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కార్తిక్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. గురువారం వారు వరంగల్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ 35 ఏళ్లుగా ఒకే పార్టీ ఒకే జెండా అనే ఆలోచనతో హన్మకొండ జిల్లా ప్రజలతో మమేకమై నిఖార్సయిన కాంగ్రెస్ కార్యకర్తలను తయారు చేసినటువంటి ఘనత నాయినికి దక్కుతుందని అన్నారు. నాయకులు ఎన్ని అవకాశాలు ఇచ్చిన పార్టీని పట్టుకొని కార్యకర్తలను పట్టుకొని గత 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశారని మంత్రిగా అవకాశం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పర్నెం అరుణ్ రెడ్డి, సెహ్వాగ్ యువజన కాంగ్రెస్ నాయకులు అజ్మీర్ సునీల్‌నాయక్, భూక్యా మణితేజ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య విభాగంలో అనిల్ కుమార్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-పరకాల



పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తూ కాకతీయ యూనివర్సిటీ సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్ రావు పర్యవేక్షణలో 'వినియోగదారుడి ప్రవర్తనపై డిజిటల్ మార్కెటింగ్ ప్రభావం' పై అధ్యయనం చేసినందుకు పీహెచ్‌డీ పట్టా పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎఫ్ఎంసీజీ అంశంపై విశేషంగా పరిశీలన చేసినందుకు రాను డాక్టర్ పట్టడం చాలా అభినందనీయమని కామర్స్ అధ్యాపకులు అనిల్ కుమార్‌ను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామ్ సుందర్ రెడ్డి, అశోక్ కుమార్, సంజయ్, కుమారస్వామి, నవీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావంతో అన్నదాత విలవిల

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండలంలో తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు అన్నదాతలు అతల కుతలమవు తున్నారు. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టా డుతున్నారు. చేతికొచ్చిన వరి, పత్తి, కూరగాయ పంటలు దెబ్బతిని కర్షకులు తీవ్రంగా నష్టపోతున్నారు. వరికోత దశలో ఉండగా తుఫాన్ ప్రభావంతో ఈదురు గాలులతో వర్షానికి వరిపంట నేలమట్టం కాగా, పత్తి పంట తడిసి ముద్దయింది. పగిలిన కాయల్లోకి నీరు చేరి పత్తి కాయలు మురిగిపోతున్నాయి. అలాగే కూరగాయపంటలైన టమాట, మిర్చి ఇతర పంటలు పూర్తిగా దెబ్బతిని పెట్టిన పెట్టుబడి రాని పరిస్థితి నెలకొందని రైతులు రోధిస్తున్నారు. తుఫాన్ ప్రభావం మరో రెండురోజులు ఉన్నట్లయితే పంటలు పూర్తిగా దెబ్బతిని పెట్టుబడి పైసలు రాని పరిస్థితి నెలకొంటుందని రైతులు బోరున విలపిస్తున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడుతున్న ప్రభుత్వం పంట నష్టం పోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని హౌజు బుజుర్గు గ్రామానికి చెందిన సయ్యద్ యాకుబ్ (35) అనారోగ్యంతో గతంలో మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులకు బుధవారం ఆత్మకూరు ఎంపీపీ మార్క సుమలతరజనీకర్ గౌడ్ పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ షేక్ ఇమామ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు సహనం వహించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

పత్రిక ప్రకటనలో బీఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు సహనంతో ఉండాలని ఆత్మకూరు మండలం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి కోరారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పదేళ్లఎమ్మెల్యేగా రూ.9 వేల కోట్లతో నియోజకవర్గానికి ఎన్నో అభివద్ధి పనులు చేసి ఒక దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. రాజకీయంలో గెలుపోటములు సహజమని ఓటమిని కూడా స్వీకరించి మనకున్న బాధ్యతలను మరవకుండా ప్రజలకు సేవ చేయాలని తెలిపారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో మందుబాబులు మద్యం సేవించి తాగిన ఖాళీ బాటిళ్ల పడవేస్తున్నారని, రైతు వేదిక మందుబాబులకు అడ్డాగా మారిందని అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని బిఎస్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం శాయంపేట రైతు వేదికను సందర్శించగా వరండాపై పగిలిన బీరు బాటిళ్ల ముక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వేదికలో రైతుల సంబంధించిన సమావేశాలు, వారి సమస్యలు పరిష్కరించుకునే విధంగా ఉండాలని, రైతువేదిక ఎదురుగా మద్యం దుకాణం ఉండడంతో మందుబాబులు మద్యం కొనుగోలు చేసి రాత్రి వేళల్లో రైతు వేదిక వరండాలో మద్యం సేవించి మద్యం మత్తులో కాలి బాటిళ్ల పగలగొడుతుండడంతో కార్యాలయానికి వచ్చే రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఏఓ గంగా జమునను వివరణ కోరగా ఈవిషయాన్ని పలుమార్లు ఉన్నతాధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

పొన్నం ప్రభాకర్‌ను కలిసిన రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హుస్నాబాద్ ఎమ్మెల్యేగా పొన్నం ప్రభాకర్ గెలుపొందిన సందర్భంగా హైదరాబాదులోని ఓ ప్రైవేట్ హోటల్లో కాంగ్రెస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకై పార్లమెంటు సాక్షిగా కొట్లాడిన పొన్నం ప్రభాకర్‌కు మంత్రివర్గంలోచోటుకల్పించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

నైపుణ్యాల మెరుగుదలకు కృషి చేయాలి

- వరంగల్ ప్రాంతీయ సంచాలకులు సత్యనారాయణెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివే విద్యార్థులలో నైపుణ్యాల మెరుగుదలకు కృషి చేయాలని వరంగల్ ప్రాంతీయ సంచాలకులు సత్యనారాయణరెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మసీదు ఆవరణలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలిమెట్టులో భాగంగా జరుగుతున్న కార్యక్రమాలను ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పాఠ్యపుస్తకాల ఆధారంగా పాఠ్య ప్రణాళికతో సరైన బోధన సామాగ్రిని ఉపయోగించి పాఠ్యబోధన చేస్తూ విద్యార్థుల ద్వారా అభ్యాసన ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను చదివించి వర్క్‌పుస్తకాలను పరిశీలించారు. గ్రంథాలయం పుస్తకాల ద్వారా కథలను చెప్పిన పిల్లలను, పున్నంచందర్ అనే ఉపాధ్యాయుడి నాలగవ తరగతి తెలుగు బోధనను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చాడ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు రౌతు స్వర్ణలత, కురుమ పున్నంచందర్, సర్దార్ కిషన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అసమానతల అంతమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి





నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సమాజంలోని అసమానతల అంతమే భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ అధ్యక్షతన బుధవారం హనుమకొండలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి చక్రపాణి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ దేశంలో ఉన్న సంపద భూమి, పరిశ్రమలు, జాతీయపరం కావాలని అంబేద్కర్ కోరుకున్నారని, అలాగే సమాజంలో ఉన్న కుల,మత, లింగ వివక్షలు లేకుండా అసమానతలు లేని సమాజం కోసం పోరాడడమే అంబేద్కర్‌కు ఇచ్చే ఘనమైన నివాళులన్నారు. అంబేద్కర్ తన జీవితం మొత్తం నిమ్నవర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేశారని అన్నారు. నేడు దేశంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సంపదను మొత్తం కొంతమంది కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ ప్రజల మధ్య అసమానతలు పెంచే విధంగా పరిపాలన చేస్తుందని మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను, తీసివేయాలని కుట్ర చేస్తుందన్నారు. అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ఉన్న అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.ప్రభాకర్‌రెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు డి. తిరుపతి, జిల్లానాయకులు భానునాయక్, జంపాల రమేష్, మాదరాజు రమాదేవి, కడారి సుదర్శన్ తదితరలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం : దాస్యం

హనుమకొండ : డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దామని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని హన్మకొండ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. అంబేద్కర్ జయంతి వర్ధంతులను నిర్వ హించడంతో పాటు వారి ఖ్యాతిని తెలిసేలా వారోత్సవాలు మాస ఉత్సవాలు వార్షికోత్సవాలు నిర్వహించుకోవాలని తెలి పారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు కారకుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అన్నారు. సాధారణంగా అంబేద్కర్ పేరును గ్రామానికి వీధికో ఏర్పాటు చేసుకుంటారని, కానీ కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం సచివాలయాన్ని, 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అంబేద్కర్ వారసుల్గా ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్దాం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివద్ధి కోసం పాటుపడిన మహనీయుడు అంబేద్కర్, ఆయన స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, టీజీపి రాష్ట్ర అధ్యక్షులు మర్రి యాదవ రెడ్డి, మాజీ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమ ప్రజల రుణం తీర్చుకుంటా

- పశ్చిమ అభివృద్ధే లక్ష్యం, ప్రజాసేవే జీవితం
- విశ్వాసంతో పని...విధేయతతో అభివృద్ధి చేస్తాను
- ప్రతి ఓటర్ మహాశయులకు ప్రత్యేక ధన్యవాదాలు
- వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సార్వత్రిక ఎన్నికల్లో అండగా నిలిచి రికార్డు స్థాయిలో విజయాన్ని అందించిన ప్రజల రుణం తీర్చుకుంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ప్రజాసేవే తన జీవితమని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.ఆత్మవిశ్వాసంతో పనిచేస్తూ విధేయతతో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. పశ్చిమ కాంగ్రెస్ పార్టీ గెలుపులో కష్టపడిన ప్రతి ఓటర్లకు ప్రత్యేక పేరుపేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీయిచ్చారు. అతిత్వరలో నియోజకవర్గంలో ప్రతి ఓటర్ను కలిసి కతజ్ఞతలు తెలియచేస్తానని అన్నారు. ప్రజా అభివద్ధి పట్ల అంకితభావంతో పనిచేయగలనని తెలుపుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల విశ్వాసానికి అనుగుణంగా అభివృద్ధి కొనసాగిస్తానన్నారు.

గొప్ప గులాబీ సైనికుడిని కోల్పోయాం

- పాగాల సంపత్ రెడ్డి సంస్కరణ సభలో దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

గొప్ప గులాబీ సైనికున్ని కోల్పోయామని, బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు నడిపిన నాయకుడు పాగాల సంపత్ రెడ్డి అని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ జనగాం జిల్లా అధ్యక్షులు జడ్పీ చైర్మన్ పాగల సంపత్‌రెడ్డి అకాల మరణానికి చింతిస్తూ సంస్మరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పాగాల సంపత్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జోహార్ సంపత్‌రెడ్డి అంటూ నినదించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పార్టీ కోసం కార్యకర్తల కోసం పనిచేసిన నాయకుడు సంపత్ రెడ్డి అని అన్నారు. జనగాం జిల్లాలో పార్టీ బలోపేతానికి ఎండలేని కషి చేశారని తెలిపారు. సంపత్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు అండగా ఉంటారని తాను అండగా ఉంటానని అన్నారు.

ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, టీజీపి రాష్ట్ర అధ్యక్షులు మర్రి యాదవ రెడ్డి, కో-ఆర్డినేటర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు.

మిచౌంగ్ తుఫాన్... రైతుల విలవిల

- తడిచి ముద్దైన పత్తిపంటలు, నేలరాలిన మిర్చి తోటలు





నవ తెలంగాణ-నడికూడ

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం, తుఫాన్, ముసుర్లతో చేతికొచ్చిన వరి పంట నేలకొరి వేల ఎకరాల్లో వరి పంట నష్టం వాటిల్లుతోంది. ఐకేపీ సెంటర్లో, మార్కెట్ యార్డుల్లో, ఖాళీ స్థలాల్లో వరి ధాన్యాన్ని అరబెట్టడంతో అకాల వర్షంతో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. వరి ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి పంట రక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు వరంగల్ జిల్లా నడికూడ మండలమే నిదర్శనం. మండల వ్యాప్తంగా 15 గ్రామాల్లో పత్తి దాదాపు 7,500 ఎకరాలు, మిర్చి 3,800 ఎకరాలు, వరి 6,500 ఎకరాల్లో పంట సాగు చేశారు. కాగా తుఫాన్ ప్రభావంతో 40శాతం వరకు పంట నష్టం వాటిల్లినట్టు అధికారులు పేర్కొంటున్నారు. మిరప తోట మంచి కాపు దశలో ఉండి కాయలు పడుతున్న దశలో తుఫాన్ రూపంలో రైతులను నిండా ముంచడంతో మిర్చి రైతులు లబోదిబోమంటున్నారు.

లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన చేతికి వచ్చే దాఖలాల్లేవని వాపోతుఆన్నరు. వ్యవసాయ పెట్టుబడికి తెచ్చిన అప్పులు భారమై రైతులకు చావే పరిస్థితి అనే దుస్థితి నెలకొందని కన్నీటిపర్యంతం అవుతుఆన్నరు. ఈ నేపథ్యంలో నష్టపోయిన రైతులను ఆదుకునేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి : తొగరి శ్రీనివాస్, సర్వపురం, మిర్చి రైతు



నేను నాలుగు ఎకరాల్లో మిర్చి తోట అప్పుచేసి సాగు చేశారు. చేతికి వచ్చే దశలో తుఫాను ప్రభావం తో నష్టం జరిగింది. పంట అంతా నేలమట్టమయింది. ఏమి చేయాలో అర్థం కావట్లేదు. అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలి.

నష్టపరిహారం అందించాలి : తోట వీరేష్, పత్తి రైతు, కౌకొండ



నేను మూడు ఎకరాలలో పత్తి పంట సాగు చేశారు. పత్తి ఏరే సమయంలో తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్నం. గత రెండు రోజులుగా ముసురుతో పత్తి ఏర లేకపోతున్నాం. దీంతో చెట్ల పైనే పత్తి తడిసిముద్దవుతోంది. తీవ్ర నష్టం వాటిల్లి తెచ్చిన అప్పు ఎట్లా తీరాలో అర్థం కావట్లేదు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం గుర్తించి నష్టపరిహారం అందించాలి.

మిర్చి పంట నేలమట్టమైంది : యార ఆదిరెడ్డి, మిర్చి రైతు, రామకష్ణాపురం



వ్యవసాయంలో మిర్చి ప్రధాన పంటగా భావించి పండిస్తే కాపు దశలో మిర్చి కాయలు పడుతున్న సమయంలో తుఫాన్ ప్రభావంతో నష్టం వాటిల్లుతోంది. మిర్చి పంట మొత్తం నేలమట్టమయింది. మిర్చి కోసం తెచ్చిన అప్పు ఎట్లా తీర్చాలి. కుటుంబం ఎట్లా బతకాలో అర్థం కానీ పరిస్థితి నెలకొంది.

నాలుగు ఎకరాల్లో నష్టం వచ్చింది : మీనుగు బాలకష్ణ, వరి రైతు, సర్వాపూర్



నాలుగు ఎకరాలలో వరి పంట వేశాను. పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షంతో వరి పంట మొత్తం నేలమట్టమయింది.తుఫాన్ ప్రభావంతో వరి ధాన్యం మొలకెత్తే అవకాశం ఉంది. ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటమొత్తం నేలపాలైంది. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలి.నష్టపోయినరైతులకు పరిహారం అందించాలి.

నామినీకి డబ్బులు అందజేత

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని వసంతాపూర్ గ్రామంలోని బాపూజీ పురుషుల పొదుపు సంఘం సభ్యుడు కూతురు విద్యాసాగర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. నామినీకి జీఎఫ్ఎస్, అభయ నిధిడబ్బులు రూ.70వేల, పొదుపు బోనస్ రూ.30,114లు బుధవారం సమితి అధ్యక్షులు, సంఘ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు మొగిడే బాపూరావు, పాలకవర్గ సభ్యులు ఇటికాల పాపారావు, ఎన్ రెడ్డి హంసారెడ్డి, మల్లాజి, అమరేందర్, ప్రేమ్సాగర్, రాజే శ్వర్, విజయరావ్, లింగమూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లోకి రానియొద్దు

నవతెలంగాణ-పరకాల

పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో దోచుకునే అంత దోచుకొని బీఆర్ఎస్ ఓడిపోయాక మళ్ళీ కాంగ్రెస్ లోకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి రాని వద్దని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ బొచ్చు దిలీప్ బుధవారం పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంతో మంది నిరుపేదలు, నిరుద్యోగులు, యువకులు, ఉద్యమకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. అడుగడుగునా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ వాళ్లను అవమానాలతో ఇబ్బందులు గురిచేస్తూ దళిత వర్గాలను తీవ్ర ఇబ్బందులకు, మనోవేదనలకు గురి చేయడమే కాకుండా ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసిన సంఘటనలు లేకపోలేదు. ఆర్ఎస్ పాలనలో భూముల కబ్జాలు, నాసిరకప్పు కాంట్రాక్టు పనులు అంతేకాకుండా విగ్రహాల పేరుతో తప్పుడు బిల్లులు పెట్టి మున్సిపాలిటీ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన టిఆర్ఎస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ ఉద్యోగాలు అమ్ముకున్న టిఆర్ఎస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.


మత్తు పదార్థాల దుష్ప్రభావంపై అవగాహన కల్పించాలి : డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-హనుమకొండ

మత్తుపదార్థాల ప్రభావం వల్ల ఎదు ర్కొనే దుష్ప్రభావాల పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని హన్మకొండ డీఎంహెచ్‌వో డాక్టర్ బి.సాంబశివ రావు పేర్కొన్నారు.జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఆర్‌బీఎస్‌కే టీమ్‌ల వైద్య అధి కారులు సిబ్బందికి వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై విలువైన జీవితాలు నాశనం చేసుకుంటున్నారని మత్తు పదార్థాలపై యువతకు వారి తల్లిదండ్రులకు అవగాహ న కల్పించాలని అన్నారు. ఎలాంటి మానసిక రుగ్మతలు లేదా సలహాలు అవసరం అనుకుంటే హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ప్రహసి త్ మానసిక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని ఆయనను సంప్రదించవచ్చునని ఆయన పేర్కొన్నారు. డాక్టర్ ప్రహసిత్ మానసిక వైద్యనిపుణులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణను ఇస్తూ సిగరెట్టు, గంజాయి, ఆల్కహాల్ మత్తు పదార్థాల వ్యసనం వల్ల చాలా మంది వ్యసనాలకు గురి అవుతున్నారనీ,ముఖ్యంగా టీనేజ్ పిల్లలకు అలవాటు కావడం వల్ల చదువు, శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు ఎదురు అవుతున్నాయన్నారు. అకాడమిక్ ప్లానింగ్ తగ్గుతూ ఈ అలవాటు వల్ల ఎదిగే వయస్సు లోని వారి జీవితం శూన్యంగా మారుతుంది. క్రిమినల్స్‌గా మారడం లేదా దిగా జారే అవకాశం ఉందనీ. కొత్త కొత్త మత్తు పదార్థాలకు అలవాటు అవుతున్నారన్నారు. టెలీమానస్ కార్యక్రమంలో భాగంగా మానసిక సమస్యలు, సందేహాలు ఉన్న వారు టోల్ ఫ్రీ నెంబర్ 144116 కు కాల్ చేసి సందేహాలను నివత్తి చేసు కోవచ్చు అన్నారు. బాలల అక్రమరవాణా, చైల్డ్ లైన్ 1098 సేవలు, బాలల సం రక్షణ కోసం అందిస్తున్న సేవల గురించి తెలియ చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ యాకూబ్ పాషా, డాక్టర్ ఉమాశ్రీ , ప్రవీణ్ కుమార్, వి.అశోక్‌రెడ్డి, భగవాన్ రెడ్డి, నవీన్, మెడికల్ ఆఫీసర్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
గురువారం | డిసెంబర్ 7, 2023 | www.navatelangana.com

దేవస్థానం చైర్మన్ పదవికి రామచంద్రయ్య శర్మ రాజీనామా



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి, మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ తన పదవికి రాజీనామా చేశారు. పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఆలయంలో తన పదవికి రాజీనామా చేస్తున్నానని బుధవారం ప్రకటించారు. రాజీనామా పత్రాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకరించిన మాజీ సీఎం కేసీఆర్, మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, అధికారులకు, ఆలయ అర్చక, ఉద్యోగులకు, ధర్మకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

హామీలు అమలు చేస్తారని ఆశిస్తున్నాం : టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ-జనగామ

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీ లన్నీ అమలు చేస్తారని ఆశిస్తున్నామని టిఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వానికి సహకరిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా కమిటీ పక్షాన అభినందనలు తెలిపారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొలువుదీరనున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టే చర్యలకు సంపూర్ణంగా సహకారం, మద్దతు తెలుపుతామన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై ఎన్నికల మానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వీలైనంత త్వరగా అమలు చేస్తారని, రికగ్నిషన్ ఆఫ్ సర్వీస్ అసోసియేషన్స్ (రోసా) నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల గుర్తింపుకు, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



మిచౌంగ్ బాధితులకు ప్రభుత్వం అండ

- **బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శాంతం రామరాజు**

నవతెలంగాణ-మహబూబాబాద్

మిచౌంగ్ తుఫానులో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, మానుకోట జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం శనిగపురంలోని వరి కల్లాలను, కోతకొచ్చిన వరి పంటలను పరిశీలించి స్థానిక ఎమ్మెల్యే మురళీ నాయక్‌తో ఫోన్లో మాట్లాడి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మహబూబాబాద్ నియోజకవర్గంలో పంటలు దెబ్బతిన్నాయన్నారు. కోతకొచ్చిన వరి పంటలతో పాటు కల్లాల్లో ఉంచిన ధాన్యం తడిసిపోయిందన్నారు. అకాల వర్షానికి తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొంటుందన్నారు. గత ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాబోవని రైతులకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే మురళీ నాయక్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలతో పాటు అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేయడానికి ఎమ్మెల్యే మురళీ నాయక్ కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఇన్నిరోజులూ వైద్యునిగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన ఎమ్మెల్యే మురళీ నాయక్ ఇప్పటినుండి సమాజంలో ఉన్న ప్రజా సమస్యలు, అసమానాతలపై యుద్ధం చేస్తారన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన మానుకోటను ఎమ్మెల్యే మురళీ నాయక్ బంగారుకోట గా మారుస్తాడని ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే ప్రజారంజకమైన పారదర్శక పాలన అని అన్నారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంశెట్టి ఉప్పలయ్య, ప్రేమ్ సాగర్ రామరాజు, సారయ్య, బాలరాజు, జాన్ విక్టర్, అలువాల వెంకన్న మరియు రైతులు పాల్గొన్నారు.



అధికారులు అప్రమతంగా ఉండండి

- **జిల్లా ఎస్పీ డా సంగ్రామ్ సింగి జీ పాటిల్**

నవతెలంగాణ-మహబూబాబాద్

మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వలన గత రెండు రోజులుగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ఉంపొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.బుధవారం గార్ల మండల శివారులోని పాకాల ఏటిని జిల్లా ఎస్పీ సందర్శించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎగువన వర్షాలు భారీగా కురుస్తున్నందున పాకాల ఏటి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. గార్ల రాంపురం మార్గం మధ్యలో ప్రవహిస్తున్న పాకాల ఏరు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున ఆయా గ్రామాలలో ఎవరన్న ఎమర్జెన్సీ ప్రెగ్నెన్సీ మహిళలు ఉంటే వారిని గార్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించేలా అధికారులు వారికి సమాచారం అందించాలన్నారు. పాకాల ఏటి ఉధృతిని ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గార్ల బయ్యారం సిఐ, ఎస్ఐలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్యనారాయణ, గార్ల బయ్యారం సిఐ బాబూరావు, గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల కృషి అభినందనీయం

- **జిల్లా కలెక్టర్ కె.శశాంక**

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించి విజయవంతం చేసిన అధికారుల కృషిని జిల్లా కలెక్టర్ శశాంక ప్రత్యేకంగా అభినందించారు. అక్టోబర్ 9వ తేదీ నుండి ఎన్నికల నగారా మ్రోగిన నాటి నుండి నవంబర్ 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ ప్రక్రియలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడంలో కృషి చేసిన రెవెన్యూ, పోలీస్, జిల్లా నోడల్ అధికారులుకు అప్పగించిన పనులను పారదర్శకంగా నిర్వహించడంలో ప్రతిభ చూపిన అధికారులకు కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు సమయస్ఫూర్తితో, అంకిత భావంతో నిర్వహించి విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రతి ఒక్కరు సమర్థులన్నారు.జిల్లాకు విచ్చేసిన ఎన్నికల అబ్జర్వర్ లకు నియమించిన అధికారులతో పాటు విధులు కేటాయించిన ప్రతి ఒక్కరు తమ విధుల్లో రాణించారన్నారు.ఇకముందు కూడా ఇలాగే పనిచేస్తూ జిల్లా పేరు నిలపాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పి సిఈఓ రమాదేవి, డిఆర్‌డిఏ పీడీ సన్యాసయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-గంగారం

మండలంలో అకాల మిచంగ్ తుఫాన్ వర్షం కురుస్తున్న కారణంగా దీని ప్రభావం ఎక్కువగా ఉన్నందున మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో అపర్ణ సూచించారు. మండలంలోని గ్రామ పంచాయతీలోని పలు గ్రామాలను సందర్శించి సమీపంలోని వాగులువంకలు, చెరువులు సందర్శించి ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని ప్రజలందరూ అవసరమైతేనే తప్ప ప్రజలు ఎవరూ బయటికి రావద్దని, రైతులు ఎవరు కూడా తమ వ్యవసాయ పనులను వాయిదా వేసుకోవాలన్నారు. అలాగే ఇంట్లో విద్యుత్ వైర్లను, తడిగా ఉన్న గోడలను ముట్టుకోరాదని అదేవిధంగా వర్షం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలందరూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మండలంలో 12 గ్రామపంచాయతీలోని ఉన్న ప్రజలందరూ ఏలాంటి సహాయ చర్యలు కావాలన్నా తమ పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామారావు, డిప్యూటీ తాసిల్దారు భారతి, కోమట్ల గూడెం సెక్రటరీ హితేశ్వర్ అధికారులు పాల్గొన్నారు.



బదిలీ భయంలో అధికారులు

- **బదిలీ వేటుకు రంగం సిద్ధం**
- **బీఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరించారని ఆరోపణలు**
- **తప్పును కప్పి పుచ్చుకునేందుకు ప్రయత్నాలు**

నవతెలంగాణ-పాలకుర్తి

10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనతో పాటు ఇటీవల తెలంగాణలో జరిగిన సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో అధికార బీఆర్ఎస్‌కి అనుకూలంగా వ్యవహరించి, కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన నియోజకవర్గంలోని పోలీస్ శాఖతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులకు బదిలీ భయం పట్టుకుంది. సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలోని అధికారులు బీఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరించి ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధికారులే బీఆర్ఎస్ కార్యకర్తల్లా వ్యవహరించారని, బీఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేసిన అధికారుల జాబితాను కాంగ్రెస్ నాయకులు సేకరించి బదిలీ వేటుకు రంగం సిద్ధం చేశారని సమాచారం. బీఆర్ఎస్ ప్రచారానికి మహిళా సంఘాలను ఐకెపి అధికారులు ఆయుధంగా మలిచారనే విమర్శలు ఉన్నాయి. ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీగా ఉండాల్సిన పోలీస్ శాఖ అధికారులు బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించి, ఎన్నికల ప్రచారంలో ప్రధాన భూమిక పోషించారనే విమర్శలు ఉన్నాయి. గౌరవప్రదమైన వైద్య వృత్తిలో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేయాల్సిన ఒకరిద్దరూ వైద్యాధికారులు తమ వైద్య వృత్తిని గాలికి వదిలేసి బీఆర్ఎస్ పార్టీకి పోలింగ్ బూతుల ఇన్చార్జిలుగా పనిచేస్తూ ఎన్నికల ప్రచారంలో పూర్తిస్థాయిలో నిమగ్నమయ్యారని ఆరోపణలు ఉన్నాయి. పోలీస్, వైద్య శాఖలతో పాటు పలు శాఖల అధికారులు సైతం బీఆర్ఎస్‌కి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రచార కార్యక్రమాలను తమ భుజస్కందాలపై వేసుకున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఐకెపిలో పనిచేస్తున్న అధికారులు సైతం డ్వాక్రా మహిళలతో పాటు సిఏలను విభజించారని. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మహిళలుగా ముద్ర వేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల ప్రచారంలో సీఏలకు రాజకీయ పార్టీల నుండి అందాల్సిన సొమ్మును ఒక అధికారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా సిఏలు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ సీఏలకు చెందాల్సిన సొమ్మును తన జేబు నింపుకున్నాడని ఒకరిద్దరూ సీఏలు చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా వైద్యాధికారిగా నేనే పదవి బాధ్యతలు స్వీకరిస్తానని ఓ అధికారి ఏఎన్ఎంలను, ఆశా వర్కర్లను, వైద్య సిబ్బందిని బెదిరిస్తూ బీఆర్ఎస్ తరఫున ప్రచారం నిర్వహించాలని భయభ్రాంతులకు గురి చేశాడని సమాచారం. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు బదిలీ వేటు పడకుండా నియోజకవర్గంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారని సమాచారం. బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన అధికారుల జాబితాను సేకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అట్టి అధికారులను భేషరతుగా బదిలీ చేయాలని అధిష్టానానికి జాబితా సమర్పించారనే ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ కొలువు తీరిన అనంతరం బదిలీ వేటు ఎంతమంది అధికారులపై పడుతుందో ఒకటి, రెండు రోజులు వేచి చూడాలి. పోలీస్, వైద్య శాఖలతో పాటు పలు శాఖల్లో పోస్టింగుల కోసం అధికారులు ఇప్పటికే ముమ్మరంగా ప్రయత్నాలు ప్రారంభించారని తెలుస్తుంది. అధికారుల బదిలీల్లో బదిలీ వేటు ఎవరిపై పడుతుందో వేచి చూడాల్సిందే.

చే...జారిన 'స్టేషన్ ఘనపూర్'

- **ప్రతీ రౌండ్లోనూ.. ఫలితాలపై ఉత్కంఠ**
- **కొద్దిగా శ్రమిస్తే హస్తమే నెగ్గేనా...?**
- **నమ్మిన వారి తీరుతోనే కొంపమునిగిందా..?**

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యేగా తాను ఈసారి గెలుస్తానని, మహిళా ఎమ్మెల్యేగా తనకి నియోజకవర్గ ఓటర్లు పట్టం కడతారని హస్తగతం అవుతుందనిగట్టి విశ్వాసం కలిగి రెండో సారి తగ్గేదేలే... అన్నట్టుగా అధిష్టానం మెప్పుతో టిక్కెట్టు తెచ్చుకుని 2023ఎన్నికల్లో తీవ్రంగా శ్రమించిన కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర... చివరి వరకు గెలుస్తాం.. అనే ధీమాతో స్టేషన్‌ఘనపూర్ బరిలో నిలిచినా.. చే...జారింది.

స్టేషన్‌ఘనపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్‌లో ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరకు ఓటింగ్ శాతం పెరిగింది. 2018 ఎన్నికల్లో పోటీ చేసిన ఇందిరకు 62,822 ఓట్లు పోలయ్యాయి. ప్రస్తుత ఎన్నికల్లో 93209 వచ్చాయి. గత ఎన్నికలతో పోల్చితే 30,387 ఓట్లు ఈసారి తనకు అనుకూలంగా వచ్చినప్పటికీ విజయం సాధించలేకపోవడం దురదృష్టకరం.

రెండు సార్లు పోటీలో.. అపజయమే..

గత అసెంబ్లీ ఎన్నికల్లో 2018లో కాంగ్రెస్ పార్టీ నుంచి మొదటిసారి పోటీ చేసిన సింగపురం ఇందిర బీఆర్ఎస్ అభ్యర్థి రాజయ్య చేతిలో 35790 ఓట్లతో ఓటమిపాలయ్యారు. కాగా కాంగ్రెస్ పార్టీ ఈసారి జరిగిన ఎన్నికల్లో రెండోసారి ఆమెకు అవకాశం ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగి కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు నెలకొన్న నేపథ్యంలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని.. గెలుపు పక్కా అని... ఆ పార్టీ శ్రేణుల్లో ఎంతో ఉత్సాహం నెలకొంది. అంతేకాకుండా నియోజకవర్గంలో దళిత ఓటర్ల సంఖ్య, మిగిలిన సామాజిక వర్గాల కంటే ఎక్కువేనని భావించిన కాంగ్రెస్ కలిసి రాలేదని అంటున్నారు.

అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోయిన ఇందిర

స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో ఒకసారి ఓటమిపాలై రెండవసారి వచ్చిన అవకాశాన్ని కూడా అందిపుచ్చుకోలేకపోయింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇందిరా గతంలో ఓటమిపాలయ్యానని సానుభూతి స్థానిక మహిళ నాయకురాలు కావడం కలిసొస్తుందనుకునే ఆశ ఉన్నప్పటికీ ఫలితం దక్కలేదు. కేవలం ఎన్నికల సమయంలోనే వచ్చి ప్రచారం చేయడంతో ప్రజలు ఆశీర్వదించలేకపోయారా..? అన్న ప్రశ్నలు కూడా ప్రజల్లో వెల్లువెత్తాయి.

కొద్దిగా శ్రమిస్తే హస్తమే నెగ్గేనా...?

ఎన్నికల షెడ్యూల్ ప్రారంభం నుంచి ప్రచారం జోరుగానే సాగింది. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని భావించిన కొందరి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మరింత ఊపుతో సాగిన ప్రచారంలో చివరి సమయంలో తగ్గినట్లుగా ఆపార్టీ నాయకుల్లో కొందరు భావిస్తున్నారు. పది రౌండ్ల అనంతరం ప్రత్యర్థికి చుక్కలు చూపించారు. 10,13,14,16, 17,18,19, 20, రౌండ్లలో ఆధిక్యం లభించినా... అనుకున్నంత సులభం కాలేదు. కొన్ని బూతుల్లో వారు వేసుకున్న అంచనాలు తారుమారవడంతో ఫలితం లేకుండా పోయింది.

'స్టేషన్' ఆనవాయితీ కూడా మారింది

నియోజకవర్గ ఏర్పాటు నుంచి ఇక్కడ అసెంబ్లీ స్థానం నుంచి ఏ పార్టీ అభ్యర్థి గెలుపు పొందుతారు. అదే పార్టీ రాష్ట్రంలో కూడా గెలిచి తీరుతుందని ఆవాయితీ వస్తున్నది. కాగా 1957లో స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ ఏర్పడగా నాటి నుంచి 1972 వరకు జనరల్ స్థానంలో ఉన్న నియోజకవర్గం కాస్త 1978లో ఎస్సీ నియోజకవర్గంగా రిజర్వేషన్ అయింది. గత 2018 అసెంబ్లీ ఎన్నికల వరకు ఇక్కడేదైతే పార్టీ గెలుస్తుందో అక్కడ కూడా గెలుస్తుందనేది ప్రజల్లో విస్తృత ప్రచారం ఉన్నది.

ప్రస్తుత ఎన్నికల్లో మాత్రం టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది. ఈ తీరు చూస్తుంటే ఈ దఫా ఓటర్లు ఆనవాయితీని మారుస్తూ తారుమారు చేశారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

నమ్మిన వారి తీరుతోనే కొంపమునిగిందా..?

కొందరూ కింది స్థాయి నాయకులను నమ్మిన తీరుతో కూడా ఫలితాల్లో ముప్పు వాటిల్లిందని తన అనుచరుల్లోనే చెప్పుకుంటున్నారు. ఈలాంటి అవకాశం మళ్లీ రాదని, ఇంత దాకా ఓట్లను సాధించి, కొద్ది పాటి మార్పులు చేర్పులపై, ప్రత్యేక శ్రద్ధ వహిస్తే గెలుపు సునాయాసం అయ్యేదని... చివరి దశలో ప్రచారంలో వెనుకంజ, కొంత వరకు కింది స్థాయి నాయకులు ఓటర్ల పట్ల చూపిన తీరుతో కొంపమునిగిందని ఆ పార్టీ శ్రేణుల్లో బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

సామాజిక వైతాళికుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్











అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం

జనగామ : బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరిలు అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రాజయ్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజమౌళి,డాక్టర్ సుగుణాకర్ రాజు, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమునలతో కలిసి జనగామ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయాలు గొప్పవన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పసుల ఏబేలు, కౌన్సిలర్లు బొట్ల శ్రీనివాస్, దళిత నాయకులు నిర్మాల రాములు, మల్లిగారి మధు, తిప్పారపు విజయ్ కుమార్, గిరిమల రాజు, కందుకూరి ప్రభాకర్, రాజకుమార్, కన్నారపు ఉపేందర్, మల్లిగారి రాజు, ఊడుగుల నరసింహులు, బక్క లక్ష్మణ్, తిప్పారపు ఆనంద్, పానుగంటి ప్రవీణ్ కుమార్, జనగామ పట్టణ యువత దళిత నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఫలాలు అందరికి అందాలి..

భారత రాజ్యాంగం యొక్క ప్రభుత్వ సంక్షేమ ఫలాలు దేశంలో అందరికి అందేలా పాలకులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (టిఎస్ ఏవై ఎస్) రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, సీనియర్ జర్నలిస్ట్ పి.జి తేందర్ అన్నారు. బుధవారం జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణా రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యం లో అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క ప్రభుత్వ సంక్షేమ ఫలాలు దేశంలో అందరికి అందేలా పాలకులు కృషి చేయాలన్నారు. అంబేద్కర్ ప్రజల కోసం తన కుటుంబ జీవితాన్నే త్యాగం చేశాడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్, తెలంగాణా రాష్ట్ర అంబేద్కర్ యువ జన సంఘం యాదాద్రి భువనగిరి జోనల్ కో ఆర్డినేటర్ ఉపేందర్ జేరిపోతుల, యాసారపు కర్ణాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వలనే ప్రపంచములోనే అతి పెద్ద ప్రజా స్వామ్య దేశం భారతదేశమని ఆ గుర్తింపు దక్కిందంటే అది ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి వలనే అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను యువతతో పాటు ప్రతి ఒక్కరూ ముందు తరాలకు అందించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఏవైఎస్ నాయకులు తూడి ఆనంద్, నిడిగొండ సర్పంచ్ నర్సయ్య, సీనియర్ రిపోర్టర్ బత్తిని అశోక్ గౌడ్, మరిగడి ఉప సర్పంచ్ కూరాకుల నాగరాజు, విజయ్, వడిగం ఆంజనేయులు, మేకల సమ్మయ్య, చామకూర చిరంజీవి, కూరాకుల నాగరాజు, కర్రె పరుశరాములు, కర్ల సిరస్ రెడ్డి, జబ్బార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో...

జనగామ కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మునిసిపల్ మాజీ చైర్మన్ సుధాకర్, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, బడికె ఉడత రవి, బడికె కృష్ణ స్వామి, బందారి శ్రీనివాస్, లీగల్ సెల్ ప్రతినిధి ఆలేరు సిద్దిరాములు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కనుకు శివరాజ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ అన్వర్ తదితరులు బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అంబేద్కర్ చేసిన కృషి ఫలితమేనన్నారు.

లింగాలఘనపురం : సమాజహితం కోసం అజన్మాంతం పోరు నడిపిన సామాజిక వైతాళికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్యాట యాకయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలను సాధిస్తామని వారు కలలు కన్న స్వప్నాన్ని సాకారం చేసేలా శ్రమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యుత్ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి, కేమిడి వెంకటేష్, రాగల్ల ఆనంద్, కుంటి సాయి, బర్రె మల్లేష్, గట్టగల్ల అనిల్, గువ్వల రవి, ఆనందం, ప్యాట రాజు, ప్యాట మహేందర్, మోత్కుపల్లి చంద్రశేఖర్, బాకీ రాజు, జిడిగల్ల విజయ్, నక్క వంశీ పాల్గొన్నారు.

బచ్చన్నపేట :బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ భీంరావు అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయన వర్ధంతిని పురస్కరించుకుని బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలతో నివాళులర్పించి అనంతరం వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని అణగారిన వర్గాల సంక్షేమానికి అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, చెరుకుపల్లి శ్రీనివాస్, దాచేపల్లిరాజయ్య, రామ్మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎండి గౌస్, తమ్మడి మహేందర్, గోలి బుచ్చిరాజు, అవధూత శీను, మినలాపురం సిద్దులు, బొమ్మన రాజయ్య, గంధమల్ల జంపయ్య, అల్వాల నర్సింగరావు, గంధమల్ల కిష్టయ్య, రామకృష్ణ, కొయ్యడ శీను, రాజిరెడ్డి, గుంటుపల్లి హరి రాములు, అంజయ్య, జార్జి, ఉప్పలయ్య, రమేష్, కిషన్, సామెల్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : రాజ్యాంగ నిర్మాత భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త సంఘ సంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రా పాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్‌లు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా చరిత్ర పుటల్లో నిలిచాడని తెలిపారు. 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మొదటి స్థానంలో ఎంపికైయ్యాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల ఆదినారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్,తిగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్,మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్,నియోజవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి,పాలకుర్తి ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య,కాంగ్రెస్ మండల నాయకులు అంజిరావు శ్రీనివాస్ రావు, నీరటి చంద్రయ్య, భూక్య మల్లేష్, గడ్డం బాబు, వాలు నాయక్, అనిల్ పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో...

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమార్,భాస్కర్, భాస్కర్, సాయిలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో...

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ తో పాటు జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ధారావత్ యాకూబ్ నాయక్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

మండల కేంద్రంలో గల గ్రంథాలయంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి అసిస్టెంట్ గ్రంథపాలకుడు కమ్మగాని శ్రావణ్‌తో పాటు ఎడవల్లి సోము, శ్రీకాంత్‌లు పూలమాలవేసి నివాళులు అర్పించారు.

రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రవీందర్

నవతెలంగాణ-బయ్యారం



తెలంగాణ రాష్ట్ర 3 వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా రేవంత్ రెడ్డికు ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ తరుపున ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుగులోతు రవీందర్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా సిపిఎస్ ఉద్యోగులకు పాత ఫెన్షన్ విధానం అమలు చేయాలని ఈ సందర్భంగా విన్నవించడం జరిగింది.

సోషల్ ఆడిట్‌కు సన్నహాలు..!

నవతెలంగాణ-మరిపెడ



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ కోసం కసరత్ జరుగుతుంది. మరిపెడ మండలంలోని 22 టీమ్‌ల ద్వారా విచారణ కొనసాగుతుందని స్టేట్ రిసోర్స్ పర్సన్ ఎన్ నరసయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మరిపెడ మండలంలోని 44 గ్రామ పంచాయతీల పరిధిలో 22టిమ్‌ల ద్వారా ఐదు రోజులపాటు విచారణ కొనసాగుతుందని ఆయన తెలిపారు. 2020 నవంబరు ఒకటి నుండి 2023 మార్చి 31 వరకు సుమారు 18 కోట్ల రూపాయలకు జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై విచారణ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విచారణలో ఒక గ్రామ పంచాయతీకి ఇద్దరు డిఆర్పిలు ఐదు రోజులపాటు సామాజిక తనిఖీ నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. మండలం మొత్తం పూర్తయిన తర్వాత చివరి రోజు మండల కేంద్రంలోని జిల్లా అధికారుల సమక్షంలో సోషల్ ఆడిట్ సాగుతుందన్నారు.



టీకాలు సక్రమంగా వేయాలి

- డాక్టర్ ఏ.అంబరీష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

నవతెలంగాణ-మహబూబాబాద్

శిశువులకు వ్యాధి నిరోధక టీకాలు సక్రమంగా వేయాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అంబరీష ఆదేశించారు. బుధవారం బయ్యారం, గంధంపెల్లి పీహెచ్సీలను తనిఖీ చేసి మాట్లాడారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి టీకాలు 100 శాతం వేయించాలని, గర్భిణీలను 12 వారాలలోపు నమోదు చేయాలని, రక్తహీనత గుర్తించి వారికి ఐరన్ ఫోలిక్ టాబ్లెట్స్ ఇచ్చే విధంగా, అవగాహన కల్పించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,3 0 సంవత్సరాల పైబడిన వారందరినీ, అసంక్రమిత వ్యాధులైన, బిపి షుగర్ క్యాన్సర్ వ్యాధులను గుర్తించి, చికిత్స అందించే లాగా, అవగాహన కల్పించాలని కోరారు. కుష్టి వ్యాధికి సంబంధించి, రాగి వర్ణము గల మచ్చలు గాని లేదా స్పర్శ లేని మచ్చలు గాని ఉన్నచో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సంప్రదించాలని, ముందుగా గుర్తించి చికిత్స తీసుకొన్నచో అంగవైకల్యం రాకుండా కాపాడగలుగుతామన్నారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు ప్రజలలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సాగర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, కృష్ణార్జునరావ్, కె.వి.రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్, వెద్య సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



తుఫాన్ ప్రభావంతో రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తక్షణం స్పందిం చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శశాంక సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్ వాడి కేంద్రం, వైద్యశాల, పా ఠశాలలు ఉంటే ఖాళీ చేయించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అధికారులు ప్రమాదాలు జరగకుండా సిబ్బందిని స్థానికంగా సిద్ధంగా ఉంచాలని, అతివేగంగా గాలులు వీస్తున్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా,పశువులు ప్రమాదాలు గురికాకుండా విడిచి పెట్టకుండా ఉండేందుకు అధికారులను ఆదేశించారు. రైతులు, రైతాంగ కూలీలు పొలాల్లోకి వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే విద్యా సంస్థలకు సెలవు ప్రకటించామని, చెరువుల వద్ద భద్రతకు ఇసుకతో నింపిన బస్తాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్థాయి అధికారులకు ఆదేశాలిచ్చారు. కేసముద్రం మండలంలోని అర్పణపల్లిని దృష్టిలో ఉంచుకుని అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్‌లు అదనంగా ఏర్పాటు చేసుకొని ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 24 గంటలు నిర్వహణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



నష్టపోయిన పంటలను పరిశీలించిన ఏవో

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని అకాల వర్షంతో నష్టపోయిన వరి పంట పొలాలను బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి బానోత్ రాంజీ నాయక్ పరిశీలించారు. మండల కేంద్రంలోని మహమ్మద్ గౌస్ పాషా వరి పంటను పరిశీలించడం జరిగింది. తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి మరియు ఇతర పంటలకు తగు సూచనలు తెలియపరచడం జరిగింది. కోతకి సిద్ధంగా ఉన్న వరి పంటని వర్షాలకు ముందు కోయరాదని, కోసిన పూర్తిగా ఆరని పనలను తుఫాను వాతావరణ నేపథ్యంలో కుప్పలు వేసేటప్పుడు ఎకరాకు 25 కేజీల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప్ప వేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించవచ్చు అన్నారు. కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లయితే గింజ మొలకెత్తకుండా ఉండడానికి ఐదు శాతం ఉప్పు ద్రావణాన్ని పనలపై పడే విధంగా పిచికారి చేయాలని వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసి ఎండబెట్టుకోవాలన్నారు. కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని వర్షానికి తడవకుండా భద్రపరచుకోవాలని, నూర్చిన ధాన్యం రెండు మూడు రోజులు ఎండబెట్టడానికి వీలుకాకపోతే కుప్పలలో గింజ మొలకెత్తడమే కాక రంగు మారి చెడువాసన వస్తుంది కావున ఎటువంటి పరిస్థితుల్లో ఒక క్వింటా ధాన్యానికి ఒక కిలో ఉప్పు మరియు 20 కేజీల పొడి ఊక కలిపి ధాన్యం పోగు పెట్టడం వల్ల గింజ మొలకెత్తకుండా చెడిపోకుండా నివారించవచ్చని రైతులకు తెలియజేయడం జరిగింది. అలాగే పొలాలలో నిల్వ ఉన్న నీరును బయటకు పంపివేయాలని సూచించారు.

మిచౌంగ్ తుఫాను కారణంగా పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

- సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్

నవతెలంగాణ-గార్ల



గత రెండు రోజులుగా మిచౌంగ్ తుఫాన్ కారణంగా మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి, మిర్చి, పత్తి పంటలు మిచౌంగ్ తుఫాన్ కారణంగా పూర్తిగా దెబ్బతిన్నాయని, వరి పంటలు కోతలు కోయడంతో నారుమళ్ళలో నీటి పాలయ్యాయని ఆవేదన వెలిబుచ్చారు. అకాలంగా వీస్తున్న గాలి దుమారంకు మిర్చి చెట్లు నేలకొరిగాయని, ప్రత్తి పంటలు దెబ్బతిన్నాయని తక్షణమే తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటలకు నష్టపరిహారం చెల్లించాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మిచౌంగ్ తుఫాను కారణంగా తడిసిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

అకాల వర్షంతో రైతులకు తీవ్ర నష్టం

మరిపెడలో...







బయ్యారంలో...



గార్లలో...





నవతెలంగాణ-మరిపెడ

తుఫాను వర్షం వల్ల గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి నెలకొంది. మరిపెడ మండలంలో 44 గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న రైతులు వరి పంట సాగు చేయగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాభావ పరిస్థితుల వల్ల చేతికొచ్చిన పంట వర్షం వల్ల తీవ్రంగా దెబ్బతిందని పలు గ్రామాల్లో చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని తానంచర్ల, రాంపురం, చిల్లంచర్ల, తాళ్లవుకల్, ఎల్లంపేట, ఆనేపురం, వీరారం, ఉల్లేపల్లి,పురుషోత్తమ గూడెం, ధర్మారం, ఎడ్జెర్ల, మరిపెడ, అబ్బాయి పాలెం, తదితర గ్రామాలలో వరి పంట నేలకొరిగి రైతులు నష్టపోయిన పరిస్థితి నెలకొంది. అకాలంగా కురిసిన వర్షాల వల్ల రైతులకు అపార నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

అధికారులు అప్రమత్తం కావాలి : డోర్నకల్ ఎమ్మెల్యే

తుఫాన్ ఎఫెక్ట్‌తో గత రెండు రోజులుగా నిర్విరామంగా డోర్నకల్ నియోజకవర్గంలో వర్షం కురుస్తుండడంతో చాలా ప్రాంతాల్లో అన్నదాత అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తెలిపారు. ఈ వర్షాల వల్ల అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని చేతికి వచ్చిన పంటను కాపాడుకోవాలని పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ జె.రాం చంద్రు నాయక్ కోరారు. వర్షాల వల్ల అనేక అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని గ్రామాల్లో వైద్య అధికారులు పర్యటించి నిత్యం ప్రజలకు సేవలు అందించాలని ప్రజలకు ఆయన సూచించారు.

బయ్యారం : అకాల వర్షాలతో భారీగా పంట నష్టపోయింది. తద్వారా అన్నదాతలు విలవిలపోతున్నారు. వేలాది ఎకరాల్లో పంటలు నీటి పాలు కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతన్నలు వేడుకుంటున్నారు. ఈదురు గాలులతో కూడిన వానలు రైతులకు కడగండ్లు మిగిల్చాయి. వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికొచ్చే పంట నీటిపాలవడంతో పరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.మండలాల పరిధిలో వరి, మిర్చి, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. నష్టం లక్షల్లో ఉంటుందని అంచనా వేస్తున్నారు.

మిచౌంగ్ తుఫానుతో జనజీవనం అతలాకుతలం

గార్ల : మండలంలో గత రెండు రోజులుగా మిచౌంగ్ తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురు స్తున్న వర్షాల కారణంగా జనజీవనం అతలాకుతలం అవుతున్నారు. తుఫాను కారణంగా వీచిన గాలి దుమారంకు బుధవారం మండలంలోని సీతంపేట గ్రామంలో రెండు విద్యుత్ స్తంభాలు, ఒక భారీ వృక్షం కూలిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వర్షాల కారణంగా మండల కేంద్రంలోని పలువురు చీరు వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎడతెరిపిలేని తుఫాను కారణంగా మండల కేంద్రానికి ప్రజలు రావడానికి అంతరాయం కలిగింది.తుఫాను కారణంగా వీస్తున్న చలి గాలులకు ప్రజలు వణుకుతూ అనేక ఇబ్బందులు పడ్డారు. తుఫాను వర్షంతో అటు ప్రజలు, ఇటు వాహనదారులతో పాటు, మూగ జీవాలు అనేక ఇబ్బందులు పడ్డారు.

మండలంలో భారీగా పంట నష్టం

గంగారం : మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గంగారం మండలంలో చేతికొచ్చిన పంటలు నీటి పాలయ్యాయి ముఖ్యంగా పత్తి, మిర్చి, వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పొలాల్లో వరి నేలకొరిగింది. కోసిన వరి మెదలు తడిసిపోయాయి. కల్లాల్లో ఆరబోసిన మిర్చి, ధాన్యం తడిసి ముద్దయ్యాయి. చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు పరదాలు, టార్పాలిన్లు కప్పుతూ రైతులు జాగ్రత్త పడుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురవడంతో చేతికి అందివచ్చిన పంట నీటి పాలయిపోతుందని గంగారం మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు గగ్గోలు పెడుతున్నారు. వెంటనే గంగారం మండలంలోని అన్ని గ్రామాలలో సంబంధిత శాఖ అధికారులు నష్టపోయిన రైతుల వివరాలను ప్రభుత్వానికి అందించి నష్టపరిహారం అందించాలని స్థానిక రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

- కుల రహిత సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యం
- సీపీఎం జిల్లా కార్యదర్శి, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్

మహబూబాబాద్ : కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా అంబేద్కర్ జీవితాంతం కృషి చేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదుల శ్రీనివాస్ అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి బుధవారం మహబూబాబాద్‌లో ఘనంగా నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి మాట్లాడుతూ కులం పునాదులపై ఒక జాతిని ఒక నీతిని నిర్మించలేమన్నారు. అగ్రకులాలు కులాన్ని తమ ఆధిపత్యం కోసం తమకంటే కింది వారిని అణిచివేయడం తాము పై కులస్తులమని గర్వం ప్రదర్శించడానికి ఉపయోగిస్తున్నాయి. అంబేద్కర్ కుల సమానతలు కులం స్వేచ్ఛ సమానత్వం సోదర భావం న్యాయం అనేవిలువలకు వ్యతిరేకమైనదని దానికి సమూలంగా నిర్మూలించి మానవ సమాజమంతా ఒకటిగా ఉండాలన్నారు. సామాజిక ఆర్థిక న్యాయం జరగాలంటే సమాజంలో అంతరాలుఅంతం కావాలని చెప్పారు. సంఘం జిల్లా కార్యదర్శి రామ్మూర్తి అంబేద్కర్ రాసిన రాజ్యాంగ రద్దుకు బిజెపి అనేక రకాల కుట్ర చేస్తుందని, మనస్మృతిని మన రాజ్యాంగంలో ప్రవేశపెట్టి దేశాన్ని మత రాజ్యాంగ మార్చాలని భావిస్తుంని, దీనిని అడ్డుకుని రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను నిలబెట్టడం రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను రక్షించుకోవడం ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ ఉద్యమం మహోన్నతంగా సాగాలని, అదే మనం అంబేద్కర్‌కు అర్పించే నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అల్వాల వీరయ్య అల్వాల ఆనంద్, మందుల మహేందర్, చేపూరి గణేష్, నాగిని సురేష్, చిన్న మల్లయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతీ ఒక్కరు ముందు ఉండాలి అని చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సరస్వతి అన్నారు. అంబేద్కర్ వర్ధంతి ఉత్సవాలను పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక భారతీయ న్యాయవాది, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, సామాజిక సంస్కర్త, అతను దళిత, బౌద్ధ ఉద్యమాన్ని ప్రేరేపించాడని, అంటరానివారి పట్ల సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడన్నారు. మహిళలు, కార్మిక హక్కులకు కూడా మద్దతు ఇచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్టా స్వామి, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో...

కుల నిర్మూలన, సమసమాజ స్థాపన కోసమే తన జీవితాన్ని దార పోసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డొనక దర్గయ్య అన్నారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తొర్రూరు మండల అధ్యక్షుడు పస్తం భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దర్గయ్య మాట్లాడుతూ అత్యంత నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో అవమానాలు ఎదుర్కొని, కష్టాలెదురైనా భరించి కష్ట పడి చదువుకొని ప్రపంచ మేధావుల సరసన నిలిచిన అంబేద్కర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. తన కుటుంబాన్ని సైతం పట్టించుకోకుండా భారత ప్రజల కోసమే సమసమాజ స్థాపన కోసమే పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ స్ఫూర్తితో కుల నిర్మూలన సమసమాజ స్థాపన కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నాయకులు శ్రీ రాములు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ కాలనీ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి దళిత బహుజన నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళితరత్న గుండాల నరసయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయిశెట్టి వెంకన్న, జై సింగ్ నాయక్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, మండల అధ్యక్షులు రాయిశెట్టి యాకేందర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్, రాజశేఖర్, సుధాకర్, కిషన్ నాయక్, ఉప్పలయ్య, యాకయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో కోసం ఉద్యమించాలి : యాకూబ్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం బహుజనులంతా ఉద్యమించాలని సిపిఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం కుల నిర్మూలన సమసమాజ స్థాపన కోసం తన కుటుంబాన్ని సైతం పట్టించుకోకుండా నిరంతరం దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తన జీవితమంతా పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. మహనీయుల జయంతి, వర్ధంతిల రోజు మాత్రమే స్మరించుకొని వదిలేయడమే కాకుండా వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొల్లం అశోక్, మర్క సాంబయ్య, జమ్ముల శ్రీనివాస్, డొనక దర్గయ్య, తిమ్మిడి రవి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయా పార్టీలకు చెందిన పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునాతన వ్యవస్థలో అందరికీ సమానమైన విద్య, ఆర్థిక, రాజకీయ సామాజిక సమానత్వాన్ని అందించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. చిన్ననాటి నుంచి సామాజిక వివక్షను ఎదుర్కొన్న అంబేద్కర్ కష్టపడి ఉన్నత విద్యనభ్యసించి, ఉన్నత శిఖరాలకు చేరుకొని తన చదువును, జీవితాన్ని అణగారిన, పేద, దళితవర్గాల అభ్యున్నతికి అంకితం చేశారని చెప్పారు. రాజ్యాంగాన్ని రచించిన ఘనత అంబేద్కర్ కే సొంతమన్నారు. ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీతారాం నాయక్, శ్రీనివాస్, సంపత్, వినోద్, వేణు, పవన్, సాయి, చంటి, కమలాకర్, దామోదర్ రెడ్డి, దుండె యాకయ్య, సురేష్ చారి, కొండపల్లి విజయ్ పాల్ రెడ్డి, బోనగిరి లింగమూర్తి, కూకట్ల వీరన్న, మల్లికార్జున చారి, బొమ్మిడి కృష్ణ రెడ్డి, గద్దల వెంకన్న, చిలుక సంజీవ, ధర్మారపు బోనం యాకన్న ,చెరుకు యాకన్న తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం వారి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు నెమలి బిక్షపతి, గంట శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయ కోవిధులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బి.ఆర్ అంబేద్కర్ తన చేతి రాతతో మన తల రాతను, దేశ భవిత రాతను మార్చిన జ్ఞాన యోధుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇమ్మడి నాగయ్య, బాల్యం రవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమవరపు రవి, మందుల గణేష్, తుడుం రాజేష్, పోతురాజు రాజశేఖర్, కందిపాటి సురేష్, మరికంటి నరేష్, నందిపాటి సురేష్, గుండెపాక రాంబాబు, కందిపాటి రాంబాబు, ఒగ్గు ఉదయ్, దాసరి శ్రీధర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వినయ్ బాబు, బీసీ జన సభ జిల్లా అధ్యక్షుడు చల్ల గోవర్ధన్ పాల్గొన్నారు.

మరిపెడ : బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కులం పునాదులపై ఒక జాతిని ఒక నీతిని నిర్మించలేమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన భావించారని తెలిపారు. ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తప్పట్ల విజయ్, వెంకటేష్, నవీన్, సిఐటియు నాయకులు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, నాయకులు నందిపాటి వెంకన్న,కొండ ఉప్పలయ్య, మట్ట మురళి, జీనక సైదులు, ఎడెల్లి శ్రీనివాస్, జనక జామ్మూర్తి, కామెళ్ళ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఎడెల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత జాతి అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎడెల్లి పరుశురాములు, హత్తిరామ్, కిషన్, గణేష్, భద్రయ్య, మట్టె కాటయ్య,ఎడెల్లి సైదులు,గోల్కొండ వెంకన్న, ఎడెల్లి ఉప్పలయ్య, గోల్కొండ ఉప్పలయ్య, భాషిపంగు కృష్ణ, భాషిపంగుసురేష్, భాషిపంగు రవి, ఎడెల్లి ఇద్దయ్య, ఎడెల్లి అశోక్,ఇరుగు హరీష్, భాషిపంగు మల్సూర్, పాల్గొన్నారు.













గంగారం : మండలంలోని కోమట్ల గూడెం గ్రామపంచాయతీలోని శ్రీ కోదండ రామాలయ చైర్మన్ సైపా సురేష్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా కోదండ రామ ఆలయ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ దళితుడు అనే కారణం చేత చిన్నతనంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొని అంటారా అని వాడి నుండి అభిమానించే స్థాయికి ఎదిగిన మహనీయు డని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వైద్య కమిటీ చైర్మన్ ప్ర తాపని శ్రీకాంత్, గ్రంథాలయ చైర్మన్ పల్లె సురేష్, కోనూరు అశోక్, సర్పంచ్ సుగుణ అశోక్ పాల్గొన్నారు.

గార్ల : సమాజంలో వేళ్లను కొని ఉన్న కుల వివక్షత, అంటరాని తనంపై సమర శంఖం పూరించిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అని ఎస్సై బానోత్ వెంకన్న, అంబేద్కర్ విగ్రహ వ్యవస్థాపక అధ్యక్షులు నేతగాని నాగేశ్వరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావులు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని అంబేద్కర్ సంఘం అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ శీలం శెట్టి.ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్, టి.శ్రీను, యాకుబ్ పాషా, సాగర్, లాల్ సింగ్, బాబు, నరసింహారావు, బాధవత్ రవి పాల్గొన్నారు.

బుగులోని వెంకన్నజాతర ఆదాయం రూ.10లక్షల985

నవతెలంగాణ-రేగొండ

బుగులోని వెంకటేశ్వరస్వామి జాతర మొత్తం ఆదాయం రూ.10లక్షల985 వచ్చినట్లు జాతర కార్య నిర్వహణ అధికారి బిల్ల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో హుండీ ఆదాయం లెక్కించగా రూ.4లక్షల55వేల825 రూపాయలు వచ్చినట్లు ఈవో బిల్ల శ్రీనివాస్ తెలిపారు. నవంబర్ 26 నుండి డిసెంబర్ 1వరకు రేగొండ మండలం తిరుమలగిరి శివారులో బుగులోని గుట్టల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర వైభవంగా జరిగింది. ఈ జాతరలో భక్తులు కానుకలుగా సమర్పించిన హుండీలను లెక్కించగా నోట్ల ద్వారా రూ.4 లక్షల37వేల105, నాణెంల ద్వారా రూ.18వేల720 మొత్తం రూ.4 లక్షల 55 వేల 825, స్పెషల్ దర్శనానికి రూ.1 లక్ష67వేల400, కేశ ఖండన ద్వారా రూ.7వేల580, గండ దీపం రూ.4వేల180, అర్చన ద్వారా రూ.6 వేల250, తై బజార్ ద్వారా రూ.15 వేల750, టెండర్ల ద్వారా రూ.3 లక్షల 44 వేలు వచ్చినట్లు, మొత్తం జాతర ఆదాయం 10లక్షల 985 రూపాయలు వచ్చినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్ల రాణి మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ గంట గోపాల్, ఏవో వాసుదేవరెడ్డి, జాతర మాజీ చైర్మన్ కడారి జనార్ధన్, ఉప సర్పంచ్ సుంకరి మనోహర్, అర్చకులు వెంకటేశ్వర్లు, సిబ్బంది కొమురజు రవి, గోరంటాల శ్రావణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భూపాలపల్లి

మిగ్ జాం(మిచాంగ్) తుఫాను ప్రభావం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఈదురుగాలతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని అధనపు కలెక్టర్ కె. వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గిద్ద ముత్తారం, మొగుళ్ళపల్లి, టేకుమట్ల మండలం ముల్కలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుఫాను ప్రభావం రాష్ట్ర వ్యాప్తంగా ఉండడం వల్ల రెండు, మూడు రోజుల పాటు పెద్ద ఎత్తున ఈదురు గాలులతో కూడిన వర్షాలు జిల్లాలో కురిసే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పంట తడిసి పాడవకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు టార్పాలిన్ కవర్లు అందించి ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మిచాంగ్ తుఫాను ప్రభావం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఈదురుగాలతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ కె వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం మండలంలోని ముల్కలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ఆయన తగిన సూచనలు ఇచ్చారు. ఆయన వెంట తహసీల్దార్ సునీత, అర్ఐ సురేందర్ రెడ్డి, సిఈఓ సాగర్ ఉన్నారు.

ఓపెన్ కాస్ట్ గనుల్లో స్తంభించిన ఉత్పత్తి

- సుమారు18వేల టన్నుల ఉత్పత్తికి విఘాతం

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓపెన్ కాస్ట్ గనులలో గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాను ప్రభావ వర్షంతో బొగ్గు ఉత్పత్తి స్తంభించింది. వర్షం కారణంగా గనులలోకి నీరు చేరడం, చిత్తడిగా మారడంతో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది. రెండు రోజులలో కేటికే ఓసీ -2, 3 రెండు ఓసీ లలో కలిపి సుమారు రెండు లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి(మట్టి తొలగింపు)కు, 18 టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది.



పాఠశాలల్లో ఉన్నతిని అమలు చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ- ములుగు

పాఠశాలల్లో ఉన్నతిని అమలు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి నీ బుధవారం ఆకస్మికంగా సందర్శించి, పాఠశాల విద్యార్థుల పఠణ సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల తరగతి గది బోధనను పరిశీలించి పలు సూచనలు చేశారు. పాఠశాలలో ఉన్నతి కార్యక్రమం అమలుతీరును, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందంతో సమావేశం నిర్వహించి ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని, కార్యక్రమ ఫలితాలను విద్యార్థులకు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు తమ పాఠశాలలోని ఒక ఉపాధ్యాయుడి తరగతి గది బోధన పరిశీలించి స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో వివరాలు నమోదు చేయాలని, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు కూడా విధిగా పాఠశాలలను సందర్శించి యాప్‌లో వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంజుల ఠాగూర్, ఏళ్ల మధుసూదన్, సముద్రాల శ్రీనివాసచారి, జవహర్ నాయక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

గ్రామాల్లో ఉన్న అన్ని పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దష్టి సారించడండని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. బుధవారం మండలకేంద్రంలోని రోడ్లను, డ్రైనేజీలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్న తరుణంలో సైడ్ కాలువల్లో చెత్త చెదారం లేకుండా నీరు ఆగకుండా ప్రవహించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దారుల వెంట బ్లీచింగ్ పౌడర్ వేయాలని,దోమలు నివారణకు ఫాగింగ్ చేయించాలన్నారు. ప్రజలు అనారోగ్య బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట డీపీఓ ఆశాలత, స్థానిక సర్పంచ్, మోటెం ధర్మారావు, జీపీ కార్యదర్శి నరేష్, జీపీ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

- అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి
- ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి సునీత

నవతెలంగాణ- భూపాలపల్లి టౌన్

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి సునీత అన్నారు బుధవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్ల ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ వర్ధంతిని భారత ప్రభుత్వం మహాపరిని దివాస్‌గా నిర్వహిస్తున్నారని తెలిపారు. బాల్యం నుండి ఎన్నో ఈసరింపులు ఎదుర్కొని అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా రాజకీయ నేతగా తొలి దళిత న్యాయశాఖ మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించి రాజ్యాంగంలో అందరికి సమాన హక్కులు, రిజర్వేషన్లు, ఓటు హక్కును కల్పించి ఆర్థిక సామాజిక సాధికారతకు పోరాడారని గుర్తు చేశారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జోగులరాజు, సంఘం నాయకులు కూడా పాత సంజీవయ్య ,వేల్పుల యాకూబ్, రడపాక రమేష్, రాజు నాయ, కోడెపాక సంజీవయ్య, వెంకటస్వామి, అజయ్ రాజశేఖర్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు :

డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచెర్ల, కొయ్యూర్ తదితర గ్రామాల్లో వివిధ రాజకీయ పార్టీలు,అంబేద్కర్ సంఘాలు, ఎమ్మార్పీఎస్, జాతీయ మానవ హక్కుల మండలి, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసంకృషి చేయాలని పిలుపునిచ్చారు.

కన్నాయిగూడెం :

అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం కన్నాయిగూడెం మండలంలో కమ్యూనిటీ హల్‌లో అంబేద్కర్ విగ్రహానికి అంబెడ్కర్ యువజన సం ఘం అధ్యక్షులు అంబాల ప్రశాంత్ పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నేటి యువత అంబే ద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. గ్రామ పెద్దలు,కొంచర్ల ముత్తయ్య, వాసంపెల్లి రాంబాబు, వాసంపెల్లి రమేష్, వాసంపెల్లి సురేష్, లక్ష్మీనారాయణ, కొంచర్ల ప్రశాంత్, రాజుకుమార్, లేగల నగేష్, పరికి ప్రవీణ్, ఆనంద్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

రేగొండ :

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు అంబేద్కర్ తీసుకువచ్చారని అన్నారు. అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పున్నం రవి, పట్టెం శంకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిలువేరు సంపత్, నాయకులు బొల్లారం రాజు, మైస వీరాజ్, గజ్జల రామకష్ణ, కోలేపాక అంజీత డార్విన్, మైస గణపతి, పున్నం శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



కేటీపీపీలో అంబేద్కర్ వర్ధంతి













గణపురం :

గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌లో బుధవారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కేటీపీపీ ప్రధాన ముఖద్వారం వద్ద ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి కేటీపీపీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఆధ్వర్యంలో చీఫ్ ఇంజినీర్ ముస్త్యాల సిద్ధయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ సిద్ధయ్య మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్ని విభాగాల సుపరింటెండెంట్లు, ఇంజినీర్లు, వివిధ సంఘాల, అసోసియేషన్ నాయకులు, కేటీపీపీ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు చందన్ సింగ్(డీఈ), మోరె కుమార్ (జెపిఎ), నర్సయ్య (ఎడిఇ), భూమయ్య(ఎడిఇ) కాటం రవి (ఎడిఇ), రాజ్ కుమార్(ఏడిఈ), రవీందర్ నాయక్(ఏడిఈ), శ్రీనివాస్ (జేఏఓ) లక్ష్మణ్, అర్టిజన్ కార్మికులు బొమ్మకంటి రాజేందర్, కోల శ్యాం పాల్గొన్నారు

కాటారం:

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ జెకె బుచ్చయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ గొప్ప కషి వల్ల, దార్శనికత వల్ల నేడు భారత పౌరులందరికి సమాన హక్కులు కల్పించబడ్డాయని తెలిపారు. బాలల కోసం ఎన్నో హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్లు హెచ్ రాజేందర్, సిరిసిల్ల శ్రీనివాస్, డిప్యూటీ వార్డెన్ ఆడెపు రజనీకాంత్, పీడీ మంతెన శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహాదేవపూర్ :

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అన్నారం గ్రామంలో ఎంపిటిసి సర్పంచ్ ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. సీనియర్ నాయకులు,యువజన నాయకులు, మహిళా నాయకురాల్లు, ఎస్సీ సెల్,ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, బీసీ సెల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గణపురం :

గణపురం మండలంలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు చెల్పూర్ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, ఎంపీపీ కావటి రజిత రవీందర్, చెల్పూర్ రెండవ ఎంపిటిసి, చెన్నూరి రమాదేవి మధుకర్, ఉపసర్పంచ్, రజియా అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్, మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చిలువేరు ఉదయాకర్, మూల రఘు, తాళ్ల పెల్లి గోవర్ధన్, తాళ్ల పెల్లి సంపత్, వార్డు మెంబర్ హమీద్, హర్ష ఆలూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కాటారం :

అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా కాటారం మండల ప్రజలు ఎమ్మెల్యే ఎన్నికల్లో తీర్పునిచ్చారని పేర్కొన్నారు. మతాల పేరుతో బిజెపి , కులాల పేరుతో బహుజన వాదం



బీఆర్ఎస్ ప్రజలను రెచ్చగొట్టేలా, మభ్య పెట్టేలా చూసిన ఓటర్లు మాత్రం శ్రీధర్ బాబుకి పట్టం కట్టారని అన్నారు. రాబోయే రోజుల్లో శ్రీధర్ బాబు మండల ప్రధాన సమస్యలు పరిష్కారం కోసం చొరవ చూపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కదారి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

మంగపేట :

అంబేద్కర్ 67వ వర్ధంతిని మండల వ్యాప్తంగా పలు ప్రజా సంఘాలు, విద్యా సంస్థలు ఘనంగా జరిపాయి. మండల కేంద్రంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రధానాచార్యులు గూళ్ల వెంకటయ్య ఆధ్వర్యంలో,అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి బాసారి హరికష్ణ ఆధ్వర్యంలో, అకినేపల్లి మల్లారంలో మాల మహానాడు జిల్లా నాయకుడు రాజమల్ల సుకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

మహదేవపూర్ :

మహాదేపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వంగపల్లి పరుశరాములు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజు, వి రమేష్ డాక్టర్ రజిత, జి రమేష్, మున్నయ్య రాజేందర్, రవీందర్ మాధురి, నాన్ టీచింగ్ సిబ్బంది రవీందర్, కరీంబి భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ.. అంబేద్కర్ గొప్పతనాన్ని దేశానికి చేసిన సేవల గురించి వివరించారు. అధ్యాపకులు సరిత, సమ్మయ్య, సదాశివ్. సంధ్య, సదానందం, రమేష్, పిన్నయ్య, పోచయ్య. నాగలక్ష్మి బోధనేతర సిబ్బంది లక్ష్మణ్. రాజయ్య. శ్రీహరి పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని పలు గ్రామాల్లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ తోట రవీందర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బండారు చంద్రయ్య ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సల్లూరు లక్ష్మణ్, కాటాపూర్లో మండల అధ్యక్షులు బందెల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, కాల్వపల్లిలో అంబేద్కర్ సంఘం నాయకులు లిప్పనపల్లి ఎల్ల స్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మయ్య, చెన్నం ఏసుబాబు, కోకిల ప్రేమ్ కుమార్, పురుషోత్తం సాంబయ్య బుజ్జిబాబు కష్ణ ఆత్మకూరు సుజాత, సమ్మక్క, వెంకటలక్ష్మి, పండు, రాజశేఖర్, వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘవాదులు, వివిధ పార్టీల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం :

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గద్దం రాజబాబు అన్నారు. బుధవారం మహ ముత్తారం మండల కేంద్రంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ అడుగుజాడల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని చెప్పారు. కాబోయే తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో తామందరం అహర్నిశలు కృషి చేస్తామన్నారు . నాయకులు దాసరి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తా....

- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్



అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చిన క్రమంలో నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ భరోసా ఇచ్చారు. బుధవారం మంథనికి వచ్చిన ఆయన మంథనిలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్య చరిత్రలో ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన తనకు నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి చేశానని అన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు, అగ్రవర్ణాల్లోని ఆలోచనపరుల ఆశీర్వాదంతో నాలుగేండ్లు ఎమ్మెల్యేగా పని చేశానని, ఎమ్మెల్యే అంటే ప్రజలకు సేవకుడనే అర్థం చాటి చెప్పానన్నారు. ఈ తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి చేసి చూపించానన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం పరామర్శలు, అంతిమ యాత్రల్లో పాడెలు మోసే సంస్కృతిని తీసుకువచ్చానని అన్నారు. నాటి నుంచి నేటి వరకు ఎన్నికల సమయంలో తనపై కాంగ్రెస పార్టీ నాయకులు అనేక ఆరోపణలు చేశారని, గత ఎన్నికల్లో రూ.900కోట్లు సంపాదించుకున్నానని, ఈనాడు రౌడీగా గుండాగా చిత్రీకరించారని అన్నారు. నేడు కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన క్రమంలో తనపై చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణచేసి ప్రజల ముందు ఉంచాలని, రూ900 కోట్లు వెలికితీసి ప్రజలకు పంచిపెట్టాలని డిమాండ్ చేశారు. డబ్బులు బయటకు తీయని పక్షంలో ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. నియోజకవర్గంలోని అనేక సమస్యలను ప్రజలకు చూపించారని, భూసేకరణ, సింగరేణి ప్రభావిత గ్రామ ప్రజల సమస్యలు, కాళేశ్వరం ప్రాజెక్టు సమస్యలను ప్రజల ముందు ఉంచారని అన్నారు. లద్నాపూర్ గ్రామంలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇప్పించడంలాంటి ప్రజలకు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇసుక లారీలు తనవేనని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నాయకులు లారీలను ఆపుతారో లేక తనవని చూపిస్తరో చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ అమలు చేయాలని, పథకాల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. తాను జెడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేసే ఆలోచనలో ఉంటే పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆలోచన విరమించుకోవాలని కోరారని, నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల విజ్ఞప్తి మేరకు విరమించుకోవడం జరిగిందని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతంతో పాటు ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తానని అన్నారు. ఓటమిగి గురయ్యామని అధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని 24గంటలు రాజగహ ఉంటుందనే విషయాన్ని మర్చి పోవద్దన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో, మహనీయుల స్ఫూర్తితో ముందుకు వెళ్తానన్నారు. బహుజనుల రాజ్యాధికారం కోసం పాటు పడుతానని, అదే తన ఏజెండానని స్పష్టం చేశారు.



సంపత్‌రెడ్డికి ఘన నివాళి

మంథని పట్టణంలోని రాజాగహ లో జనగామ జెడ్పీ చైర్మన్, భీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.



హెూంగార్డ్ ఆఫీసర్స్ సేవలు అమోఘనీయం

- ఘనంగా హెూంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలు : జిల్లా ఎస్పి గౌస్ ఆలం

నవతెలంగాణ- ములుగు

హెూంగార్డ్ ఆఫీసర్స్ సేవలు అమోఘనీయమని జిల్లా ఎస్పి గౌస్ ఆలం అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో హెూంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలను జిల్లా ఎస్పి గౌస్ ఆలం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో క్షేత్రస్థాయిలో నిరంతరం విధులు నిర్వర్తిస్తూ పోలీస్ స్టేషన్స్, పోలీస్ కార్యాలయాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు ఆఫీసర్స్ సేవలు అభినందనీయమని అన్నారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్‌తో పాటు వరదల సమయంలో, బందోబస్తు సమయాల్లో ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయంగా విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్స్ ఆఫీసర్స్ పాత్ర చాలా కీలకమని అన్నారు. అనంతరం విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పలువురిని సన్మానించారు. హెూమ్ గార్డ్ ఆఫీసర్స్‌తో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి పిల్లలకు మంచి విద్యను అందించాలని దానిలో భాగంగా ఏటువంటి సహాయాన్ని అయినా పోలీస్ శాఖ తరపున అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూమ్ గార్డ్ ఆర్ఐ వెంకటనారాయణ, 70 మంది హెూంగార్డ్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీఎల్పిఓ సుధీర్‌కుమార్ సందర్శించారు. అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడువకుండా దాన్యంపై టార్పలిన్ కవర్లు కప్పాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి పశువులు రాకుండా చూడాలని కోరారు. ఆయనవెంట ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్, మండల పంచాయతీ అధికారి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రాజు, తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి జెడ్పీటీసీ గండ్ర పద్మ పరామర్శ



నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్దారం గ్రామం ఎస్సీ కాలనీలో బొచ్చు శంకర్ తల్లి మృతిచెందగా బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సతీమణి గణపురం జెడ్పీటీసీ గండ్ర పద్మ సత్యనారాయణరావు పరామర్శించారు. వారి వెంట మండల వైస్ ఎంపీపీ అశోక్, గ్రామ సర్పంచ్ ఆగం రావు, గుండు నారాయణ, ఊరడి మురళి, గడ్డం సదయ్య,ల్యాదల బిక్షపతి,రౌతు భద్రయ్య, పెరుమల్ల నర్సయ్య,.రవి తదితరులు ఉన్నారు.

హనాలను పోలీసుల తనిఖీ



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో మంగళ వారం కాలేశ్వరం రోడ్డు వైపువెళ్తున్న వాహనాలను ఎస్ఐ భవన్ సేన ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. కొయ్యూరు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాం ఛనీయ సంఘటన జరగకుండా వాహనాలు తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువీకరణ లేని వాహనదారులకుజరినమ విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలి పెట్టారు. ఈ తనఖీలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు ఉన్నారు.



జాతీయ మిర్చి బోర్డు డైరెక్టర్

సాంబశివరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మంగపేట

జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివ రెడ్డిని బుధవారం అఖినేపల్లి మల్లారం గ్రామానికి చెందిన యూత్ సభ్యులు, గ్రామస్థులు పూల మాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్ష, కార్యదర్శులు లక్కీ ప్రశాంత్, గగ్గూరి రమణయ్య మాట్లాడుతూ తమ గ్రామంలో పుట్టి పెరిగిన సాంబశివరెడ్డికి రాష్ట్రస్థాయి ఎలైట్ డీలర్ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సాంబశివరెడ్డి భవిష్యత్తులో రాజకీయంగా, వ్యాపార పరంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సాంబశివరెడ్డి మాట్లాడుతూ... యువత సన్మార్గంలో పయణించి దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని ఆకాంక్షించారు. ఈ ప్రాంత ప్రజల సహకారంతో మరిన్ని ఉన్నతస్థానాలను అధిరోహించేందుకు ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మోయినుద్దీన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి కటుకూరి శేషయ్య, ధూళిపాల బాలకష్ణ, తొండపు సంజీవరెడ్డి, లక్కీ వెంకన్న, శెట్టిపల్లి రాజు, పాపయ్య యూత్ సభ్యులు తడికల వినయ్, మీడియం సతీష్, బొడ్డు కవిత, తంబాల సుధారాణి, స్థానిక రైతులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు సంఘటితం కావాలి

టీఆర్ టీఎఫ్ రాష్ట్ర చీఫ్ పాట్రోన్ లక్కిరెడ్డి సంజీవరెడ్డి

నవతెలంగాణ- ములుగు

ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితం కావాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర చీఫ్ పాటర్న్ లక్కిరెడ్డి సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో టిఆర్టిఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా లక్కిరెడ్డి సంజీవరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ టీఆర్టిఎఫ్ సంఘం ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం శ్రమిస్తుందన్నారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం మౌనం వీడి గళం ఎత్తాలని పిలుపునిచ్చారు. సంఘ బలోపేతానికి ప్రతి ఒక్క సభ్యుడు కషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సంఘం ఉమ్మడి రాష్ట్రాల కోకన్వీనర్ ద్రాక్షపు విష్ణుమూర్తి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్డే కిషన్, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులుగా పోరిక శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర రాజునాయక్ , రాష్ట్ర కౌన్సిలర్లుగా బి.రామన్, ఈ జవహర్‌లాల్, పి శివరాం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు డి విష్ణుమూర్తి ప్రకటించారు. నూతన కార్యవర్గాన్ని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.



నియంతృత్వ, కుటుంబ, అవినీతి పాలన వల్లే

బీఆర్ఎస్ ఓటమి : ప్రజాసంఘాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో వరుసగా రెండు సార్లు గెలిచి, అధికారం కొనసాగించిన బీఆర్ఎస్‌ను తెలంగాణ ప్రజలు తిరస్కరించడం పట్ల ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుండగా, నియంతత్వ,అవినీతి కుటుంబ పాలనతో ఓటమి పాలైనట్లు ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్, పీక కిరణ్ ఆరోపించారు. బుధవారం మండలంలోని కొయ్యూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొత్తగా అధికారం చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలనకు భిన్నంగా ప్రజాస్వామికంగా, ప్రజానుకూలంగా, చట్ట బద్ధంగా పరిపాలించాలని ఆకాంక్షించారు. ప్రశ్నించే గొంతులపై కొనసాగిస్తున్న అప్రకటిత నిషేధాన్ని, నిర్బంధాన్ని ఎత్తివేయాలని కోరారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందన్నారు. నిరుద్యోగ యువతను ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించకుండా మోసగించిందని అన్నారు. విద్యా, వైద్య రంగాలను ధ్వంసం చేసిందని, వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. సింగరేణి సంస్థను కుదేల్చేసిందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలతో, ప్రజా సంఘాలతో మాట్లాడకుండా కేసీఆర్ దొరల ఫ్యూడల్ పాలనను నిస్సిగ్గుగా సాగించాడని ఆరోపించారు. దీంతో ప్రజలు ఈ ఎన్నికల్లో కెసిఆర్ గులాబీ ప్రభుత్వాన్ని మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీని ఓడించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కామర గట్టయ్య కర్ణాటక సమ్మయ్య మారపల్లి మల్లేష్‌దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు, శ్రీధర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై రవికుమార్

నవతెలంగాణ-మంగపేట

అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్సై గోదరి రవికుమార్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో కొత్తగా వచ్చిన వారు అనుమానాస్పదంగా తచ్చాడుతున్న వారు ఎవరైనా ఉంటే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలని తెలిపాడు. అనంతరం వివరాలు తెలియని ఓ వ్యక్తి ఫోటోను విడుదల చేసిన రవికుమార్ సదరు వ్యక్తి మండల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అనుమానితునిగా ఉన్నాడని కావున ఆ వ్యక్తి ఎక్కడ కనిపించిన తక్షణం 8712670092, 8712670093 ఫోన్ నెంబర్లను సంప్రదించి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

మీచౌంగ్ తుఫాన్‌తో అతలాకుతలం

- 6 నెలల రైతు కష్టం వర్షార్పణం
- పంట పొలాల్లోనే మొలకెత్తుతున్న వరి
- కోసిన ధాన్యం రాశులను కాపాడుకునేందుకు అన్నదాతల ఆరాటం
- కొత్త ప్రభుత్వం పైనే రైతుల ఆశలు







నవతెలంగాణ- ములుగు

గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు అన్నదాతలను అతలాకుతలం చేస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయానికి వర్షం రూపంలో నీటిపాలు చేస్తుంది. వేలాది రూపాయల పెట్టుబడి వర్ష ప్రభావంతో ఆగమవుతుంటే అన్నదాతల గుండెలలో రోదన మిగులుతుంది. ఆరు నెలలుగా శ్రమించి పండించిన పంట తీరా చేతికొచ్చే సమయానికి తుఫాను రూపంలో రైతుల పాలిట శాపంగా మారడం శోచనీయం. ములుగు జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు అన్నదాతలకు నిద్రను దూరం చేస్తున్నాయి. కోత కోసే సమయానికి వర్షం రావడంతో పంటచేలోనే మొలకలు వచ్చే దుస్థితి నెలకొంది. కొంతమంది రైతులు కోసిన వరి ధాన్యాన్ని కాపాడుకునేందుకు శ్రమించాల్సి వస్తుంది. ధాన్యం రాశులపై వర్షంలో తడుస్తూ.. పర్దాలు కప్పుతూ.. ధాన్యం కుప్పకిందికి మీరు రాకుండా చుట్టూ గాడి కొడుతూ.. రైతులు పడుతున్న గోస కన్నీళ్లు తెప్పిస్తుంది. ఏది ఏమైనా తుఫాను ప్రభావం రైతులపై తీవ్రంగా పడుతుండగా, ములుగు జిల్లా వ్యాప్తంగా కోట్లాది రూపాయల నష్టాన్ని మిగులుస్తుంది. కాగా తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని, గతంలో లాగా కాకుండా ధాన్యం తరుగును లేకుండా కొనుగోలు చేయాలని, పండించిన పంటకు సరిపడా ధాన్యం బస్తాలు సరఫరాల చేయడంతో పాటు రవాణా సరఫరా మెరుగుపరిచేందుకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు. మారిన ప్రభుత్వంలోనైనా తమ తలరాతలు మారుతాయేమోనని అన్నదాతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వేలాది ఎకరాల వరి, మర్చి పంట నష్టం

రాష్ట్రంలో కురుస్తున్న మించాంగ్ తుఫాన్ తో ములుగు జిల్లాలో కురిసిన వర్షానికి వరి, మిర్చి రైతులు నష్ట పోయారు. ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట్, మంగపేట మండలాల్లో కొన్నిచోట్ల వరి ధాన్యం కోసి కళ్ళల్లో అరవేగా అకాల వర్షాలతో తడిసి ముద్దయింది. కొన్ని చోట్ల కోతకు వచ్చిన వరి పంట నూట మునిగిపోవడంతో రైతులు దిక్కుతో ని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. జిల్లాలో వందల ఎకరాలకు పైగా వరి పంట నీట మునగగా, వేలాది బస్తాల వరి ధాన్యం కల్లాల్లో తడిసి ముద్దయింది. వందల ఎకరాల మిర్చి పంట కూడా తుఫాన్ తో పూత ఖాతా రాలి రైతు నిరాశతో కుమిలిపోతున్నాడు. మిర్చి పంటపై లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మంచి దిగుబడి పొందే సమయంలో తుఫాన్ రావడంతో కంటతడి పెడుతున్నారు. కాగా రెండు రోజులుగా జిల్లాలో ఒక మోస్తారుగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. బుధవారం ములుగు జిల్లాలో వర్షపాతం వెంకటాపూర్ మండలంలో 71.2 మిల్లీమీటర్లు నమోదు కాగా ములుగు మండలంలో మాత్రం 37.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. అదేవిధంగా గోవిందరావుపేట లో 62.2, తాడ్వాయిలో 57.6, ఎటూర్నగరంలో 58.6, కన్నాయి గూడెంలో 55.6, వాజేడు లో 43.8, వెంకటాపురంలో 61.6, మంగపేట మండలంలో 65.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా జిల్లా మొత్తం మీద 57 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.



ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రభుత్వ అధికారులు బుధవారం పలు ముంపు ప్రాంతాలను పరిశీలించారు. తాహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ జిల్లా పంచాయతీ అధికారి తదితరులు మండలంలోని ప్రాజెక్టు నగర్ గుండ్ల వాగు దెయ్యాలవాగు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లతో మాట్లాడి వర్షం పెరిగి వరదలు పెరిగితే వెంటనే సమాచారం అందించాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రజలను ప్రభుత్వం చేయాలని ఆదేశించిన నేపథ్యంలో అందరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఐ, ఎమ్ఆర్ఐ రాజేందర్ సుధాకం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

తుఫాన్ ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న వర్షాలు వరదలకు అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 18 గ్రామ పంచాయతీలు మరియు ఇతర సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీ లోను అధికార యంత్రాంగం వర్షాలు వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వరదలు ఇండ్లు కూలిపోవడం శిథిలావస్థకు చేరడం గోడలు వరగడం వంటి సంఘటనలు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలని తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ అల్లం రాజకుమార్, ఎంపిఓ సాజిదా బేగం, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



చర్చి వార్షికోత్సవం, సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపల్లికోటలోని యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరం ఆవరణలో పాస్టర్స్ జోసఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో చర్చి 16వ వార్షికోత్సవం, సెమీ క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా దైవజనులు పాస్టర్ స్యాంసన్ (ఐపిసి తెలంగాణ స్టేట్ సెక్రటరీ ,వరంగల్) పాల్గొని దైవ వర్తమానం అందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎజ్రా (హన్మకొండ), పాస్టర్ సిలాస్, పాస్టర్ లూకాస్ బర్న్, పాస్టర్ రాజేష్ , వివిధ ప్రాంతాల నుండి విశ్వాసులు సభ్యులు జీసస్ లవ్స్ ప్రేయర్ టీం సభ్యులు, స్థానిక సంఘ సభ్యులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. దేశ, రాష్ట్ర ప్రజలందరి క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి : సుబ్బయ్య నాయుడు

నవతెలంగాణ-మంగపేట

అకాల వర్షంతో నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి సుబ్బయ్య నాయుడు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని కమలాపురం గ్రామంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. మిచాంగ్ తుపాను కారణంగా మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా వరి పంటలతో పాటు మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లాల్లో ఉన్న వరిధాన్యం తడిసి ముద్దయిందని, కోయని పంట నేల కొరిగిందని బాధపడ్డారు. ఇప్పటికే పలు రకాల తెగుళ్ళతో ఇబ్బందులు పడుతున్న మిర్చి రైతులకు అకాల వర్షాలు శాపంగా మరాయన్నారు. వర్షం మూలంగా మిర్చి తోటల్లో ఇసుక మేటలతో పాటు వరద నీరు నిలిచి మొక్కలు చనిపోతున్నాయని తెలిపారు. పెట్టుబడులకు భారీగా అప్పులు తెచ్చిన రైతులను అకాల వర్షం నిండా ముంచిందని వాపోయారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వర్ష ప్రభావంతో నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సుబ్బయ్య నాయుడు డిమాండ్ చేశారు.



అంబేద్కర్ జీవితం ఆదర్శప్రాయం

ఏరియా జీఎం శ్రీనివాసరావు

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం సదా అనుసరణీయం, ఆదర్శప్రాయం అని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి అంబేద్కర్ స్టేడియంలోని అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అట్టడుగు స్థాయి నుంచి ఎన్నో వ్యయ ప్రయాసనుకోర్చి, ఒడిదుడుకులు ఎదుర్కొంటూ, భారత రాజ్యాంగ నిర్మాత స్థాయికి ఎదగడం మానవజాతి గర్వించదగ్గ విషయమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు మనమంతా కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం వెంకటయ్య, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారం, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎంవి రావు, ప్రెసిడెంట్ భూక్యా మోహన్, బ్రాంచ్ సెక్రటరీ హేమ నాయక్, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు చంద్రశేఖరరావు, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

నియంతృత్వ పోకడల వల్లే బీఆర్ఎస్ ఓటమి

టీఎస్ యూఎస్ నాయకులు కామెర గట్టయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

నియంతత్వ పోకడల వల్లే అసెంబ్లీ ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి ఓటమిపాలైందని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతల రాజ్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన రైతు స్వరాజ వేదిక జిల్లా కన్వీనర్ కర్ణాటక సమ్మయ్య, ఉత్తర తెలంగాణ మాల సంఘాల జేఏసీ కన్వీనర్ పీక కిరణ్‌తో కలిసి మాట్లాడారు. గతంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో వరుసగా రెండు సార్లు గెలిచి, అధికారం చేజిక్కించుకున్న భారత రాష్ట్ర సమితి (బి. ఆర్. ఎస్)పార్టీ ని తెలంగాణ ప్రజలు తిరస్కరించడం పట్ల సీపీఐ (ప్రజా సంఘాలు) హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. కొత్తగా అధికారం చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలనకు భిన్నంగా ప్రజాస్వామికంగా, ప్రజానుకూలంగా, చట్ట బద్ధంగా పరిపాలించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.ముఖ్యంగా ప్రశ్నించే గొంతుకలపై కొనసాగిస్తున్న అప్రకటిత నిషేదాన్ని, నిర్బంధాన్ని వెంటనే ఎత్తివేయాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని, తెగించి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించకుండా దారుణంగా వంచించిందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్‌తో పాటు మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీని ఓడించి నందుకు రాష్ట్ర ప్రజలను అభినందించారు. ఈ సమావేశంలో దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు , శ్రీధర్, ప్రజాసంఘాల నాయకుడు అక్కల బాపు, రాదండి దేవేందర్, సిపిఐ ఎంఎల్ రేబిలేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ములుగులో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



నవతెలంగాణ -ములుగు

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి బుధవారం కాంగ్రెస్ పార్టీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి మాదిగ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపల్లి రాజేంద్ర గౌడ్, చింతలనిప్పుల బిక్షపతి, వంగ రవి యాదవ్ మాట్లాడారు. ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ సాధించిపెట్టిన సామాజిక హక్కును వినియోగించుకుని దళిత మేధావులంతా రాజకీయంగా ఎదిగి రాజ్యాధికారం వైపు పయనించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నదునూరు రమేష్ మాదిగ, ఓరుగంటి అనిల్ మాదిగ, ఓరిగంట కష్ణ మాదిగ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ములుగు మండల అధ్యక్షులు మట్టవాడ తిరుపతి మాదిగ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గోడ రఘు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కొలపాక రాజేందర్ మాదిగ, మాదారి రాజ మాదిగ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బోడ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

జీపీని తనిఖీ చేసిన డీపీఓ



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీని డిపిఓ ఆశాలత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి జీపీ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పారిశుధ్య పనులను ప్రతి రోజు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు జీపీ సిబ్బంది అందరూ పని చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం గా వ్యవవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి నరేష్, సిబ్బంది ఉన్నారు.

నేల కొరిగిన రైతన్న ఆశలు





నవతెలంగాణ-మంగపేట

పెట్టుబడులకు అప్పులు తెచ్చి ఆరుగాలం కష్టించి చెమటోడ్చి పండించిన పంటపై రైతన్న పెట్టుకున్న గంపేడాశలు నేలకొరిగాయి. ఆకస్మికంగా ముంచు కొచ్చిన మిచాంగ్ తుఫాను మండల రైతాంగాన్ని ముప్పేట ముంచింది. నిన్నటి వర్షానికి ధాన్యం తడవకుండా ఎలాగోలా కాపాడుకుంటే సరిపోతుందని భావించిన రైతులకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం వారి ఆశలపై పూర్తిగా నీరు చల్లి తీవ్ర నష్టాల పాలు చేసింది. కోసిన వరి ధాన్యం ఓ పక్క కల్లాల్లో తడుస్తుండగానే కోయాల్సిన పంట మరో ప్రక్క పొలంలోనే నేల వాలిపోయి దుఃఖాన్ని మిగిల్చింది. కల్లాల వద్ద ధాన్యం తడవకుండా కాపాడుకోవడానికి, వర్షం భారీ నుండి పొలంలోని పంటను కాపాడుకోవాడానికి పరుగులు పెట్టిన రైతుల భాద వర్ణనాతీతం. కల్లాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభత్వమే కొనుగోలు చేయడంతో పాటు, వర్ష ప్రభావంతో నేల కూలిన పంటకు నష్ట పరిహారం ప్రభుత్వమే అందించి ఆదుకోవాలని మండల రైతాంగం అధికారులను వేడుకుంటున్నారు.

ఎరువుల షాపులపై నిఘా కరవు !



నవతెలంగాణ-కన్నాయిగూడెం

రైతన్నలు మోసాల బారిన పడక తప్పడం లేదు. విత్తనాలు, ఎరువుల పేరుతో ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలోని కొందరు వ్యాపారులు వారిని నట్టేట ముంచేస్తున్నారు. నాసిరకం సరుకులు ఇవ్వడం ఒకవైపు అయితే.. మరోవైపు ఉద్దెర సాకుతో అధిక డబ్బులు వసూలు చేస్తూ దోచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కానీ ఇంత జరుగుతున్నా సంబంధిత అధికా రులు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు విని పిస్తున్నాయి. నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తు న్నారు. ఉద్దెర సాకుతో రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కొందరు ఫర్టిలైజర్ షాప్‌ల యజమానులు అందని కాడికి దంటుకుంటున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంటల సాగు చేసే సమయంలో ఉద్దెర పేరుతో రైతులకు ఎరా వేసి ఎరువులను విక్రయిస్తున్నారని పలువురు రైతులు ఆవేదన. పంట చేతికి వచ్చిన వెంటనే రెండు, మూడింతలు డబ్బులు దండుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఏడాది కనీసం షాపులపై తనిఖీలు చేయలేదు,ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం ఎందుకు చర్యలు తీసుకువడం లేదని ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.



నేటి సమాజానికి ఆదర్శనీయులు అంబేద్కర్









నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం జీవితాంతం కృషి చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి సమాజానికి ఆదర్శనీయమని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి అన్నారు. బుధవారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్నతనంలోనే ఎన్నో అసమాన తలను ఎదుర్కొని, ఉన్నత స్థాయికి ఎదిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేటి సమాజానికి ఆదర్శనీయమని యువత ఆయన ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో(ఐద్వా) మహిళా సం ఘం జిల్లా అధ్యక్షురాలు జయశ్రీ, జిల్లా నాయకురాలు రమాదేవి, ప్రజా సంఘ నాయకులు ధరావత్ భానునాయక్, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

56వ డివిజన్‌లో అంబేద్కర్ వర్ధంతి ...

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో యువత ముందుకు కదలి దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాలని గ్రేటర్ వరంగల్ 56 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల వెంకటరమేష్ యువతకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్ర హానికి పూలమాల వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువతరం ముందుకు నడవాలన్నారు.

పేదల సంక్షేమమే అంబేద్కర్ ఆశయం

భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు బుధవారం అంబేద్కర్ సర్కిల్లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ పెరుమాండ్ల రామకృష్ణ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేశాడని బోధించు, సమీకరించు పోరాడు అనే నినాదంతో దళిత జాతిని సంఘటితం చేశారన్నారు.

యువత అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు నడవాలి : మంద శ్రీకాంత్

నయింనగర్ : దేశంలోనీ నేటితరం యువత విద్యార్థులు అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు నడవాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నేత ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. బుధవారం అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలోని ఎస్‌డీఎల్‌సీఈ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద గొప్ప వ్యక్తిగా పేరుపొందిన మహానీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దేశ మార్పు కోసం నేటితరం యువత, విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలు, ఆలోచన విధానం కోసం ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మచ్చ పవన్‌కళ్యాణ్, శిరీష, ప్రవళిక, వైష్ణవి, మానస, అనూష తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో...

ఎన్జీవోస్ కాలనీ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సభ ప్రజాసంఘాలు సిపిఎం పార్టీ హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వి వీరన్న అధ్యక్షతన రాంనగర్‌లో జరిగింది ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి సిపిఎం జిల్లా సెక్టార్ సభ్యులు తేలూరి ఉప్పలన్న పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం దేశవ్యాప్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మను ధర్మ శాస్త్రం మతోన్మాదులు రెచ్చిపోతున్నారని వారిని అరికట్టాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయసాధన కోసం పాటుపడాలని, కుల నిర్మూలన జరగాలని, పేద ప్రజలకు అందరికీ సమాన హక్కులు రావాలని, భారత రాజ్యాంగాన్ని రక్షించాలని, తిండి లేనటువంటి వాళ్లకు పేదలకు గుడిసెలు ఇవ్వాలని, రిజర్వేషన్లు అమలు చేయాలని, దేశవ్యాప్తంగా దళితులు గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ అమలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రమాదేవి ,మంజుల, పావని, భాగ్య, శ్రీమాతా, స్వప్న, సిపిఎం మండల నాయకులు బోట్ల స్వామి, దాసు, వల్లపు రాజు, నాయకులు ప్రజా సంఘాల నాయకులు దరావత్ రమేష్, శేఖర్, అల్గోజు రవీంద్ర చారి, నాగేల్లి సాంబయ్య, పి రాములు, అంగిడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి ....

ఆత్మకూరు : అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఆత్మకూరు ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ అన్నారు. మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో డాక్టర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు కేవీపీఎస్ మండల అధ్యక్షులు దామేర రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ మార్క సుమలత రజనీకర్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండ కుమారస్వామి, సయ్యద్ మౌలానా, సయ్యద్ భోస్కేర్, బొబ్బిలి చిన్నవలి, ఆటో కరీం, యాకుబ్, సంతోష్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

బుధవారం మండల కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ 67వ పరినిర్వహణ దినం విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి విద్యావంతుల వేధికసభ్యులు పెరుమాండ్ల శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తనుగుల సాయికుమార్, పోతుగంటి ఇందిరా, డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి ....

శాయంపేట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్, కెవిపిఎస్, ఏబిఎస్‌ఎఫ్, బి ఎస్ ఎస్, దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లాఉపాధ్యక్షులు బోట్ల కుమార్, మురహరి, అఖిల్, దేవేందర్, రాకేష్, రమేష్, ఏబిఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగుల పవన్ కళ్యాణ్, బీఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్, దళిత సంఘాల నాయకులు అరికిళ్ల దేవయ్య, మారపల్లి సుధాకర్, క్రాంతి, 121 న్యూస్ సీఈవో దామెర లెనిన్, కాంగ్రెస్ నాయకులు చిందం రవి, దుబాసి కష్ణమూర్తి, మారపల్లి కటయ్య, రాజు, వడ్డేపల్లి శ్రీనివాస్, బాసాని మార్కండేయ, సమ్మయ్య, పరమేశ్వర్ పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

పరకాల : రాజ్యాంగ నిర్మాత, బహు మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలనేసి అంబేద్కర్ యువజన నాయకులు గోవింద్ సురేష్ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు సోద రామకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ తోనే దేశ సమగ్ర అభివృద్ధి వికాసిస్తుందని అందుకు రిజర్వేషన్లు పరికల్పనే అన్నారు. నేటి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు జయపాల్ రెడ్డి, సారయ్య ,దేవయ్య, రవి ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ములుగురి బిక్షపతి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్త బిక్షపతి,సోమరాజు, గురు ప్రసాద్, దుబాస్ వెంకటస్వామి,రాజభద్రయ్య, తదితరులు పాల్గొన్నారు . అంబేద్కర్ భవనంలో పట్టణంలోని రాజపేట ,మాదారం, పరకాల కాలనీలోని అంబేద్కర్ భవనాలలో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కాలనీవాసులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు.

దామెర : భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం మండలం పులుకుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళీమాదిగ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దండు రాజు, ఎంపీటీసీ గోవిందుఅశోక్ సంధ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. దామెర గ్రామపంచాయతీలో సర్పంచ్ శ్రీరామ్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జానపద సుమలత, దండు సుదన్, అంకేశ్వర రాజు, కారోబార్ బొబ్బిలి, రమేష్, రతన్, గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలి

హనుమకొండ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం హరించి వేస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని హన్మకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్, నాయకులు రమేష్ దేవా, పూర్ణ చందర్, ఎర్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

31వ డివిజన్ శాయంపేట సర్కిల్‌లో

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధి 31వ డివిజన్ న్యూ శాయంపేట్ సర్కిల్ లోని తన పార్టీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ప్రసాద్,





సతీష్ రమేష్, సల్మాన్, డేవిడ్ క్రాంతి పాల్గొన్నారు.

ఐనవోలు : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వర్షన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులుగా కెఆర్.నాగరాజుకు మద్దతుగా ఓటువేసిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ కమిటీ, అనుబంధ సంఘాలు, అభిమానులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : భారత రాజ్యాంగ రక్షణే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. బుధవారం దేవన్నపేటలో బాబాసాహెబ్ అంబే ద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మహానీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ప్రతియువత నడుము బిగించాలని రాజ్యాంగ రక్షణే మనకు మార్గమని, దేశ ప్రజలకు ఓటు హక్కును కల్పించి, రాజ్యాంగంలో స్వేచ్ఛా, హక్కులు, రక్షణ ధ్యేయంగా మహానీయుల అలోచన విధానాలతో ముందుకు పోవాలన్నారు. బానిసత్వం నుండి మనం విముక్తి పొందేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీకులాలు ఐక్యతతో పోరాటాలు చేసి మూలవాసుల సిద్ధాంతంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ చుంచు విజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సందెల రవిందర్(చిన్న), కలకోటి సుధాకర్, డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీపతి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పోలెపాక ఆశోక్, బీఆర్ఎస్ నాయకులు చుంచు సదానందం, కొమురయ్య, గన్నెబోయిన సాంబరాజు, మాజీ సర్పంచ్ అడేపు వీరస్వామి, కొర్నేల్, స్వామి, లింగయ్య, మేకల పాణి, ఇసంపల్లి కట్టయ్య, చుంచు సుందర్, కిరణ్, పౌలు తదితరులు పాల్గొన్నారు.